# నిశ్శబ్ద అంధత్వ వ్యాధి - గ్లాకోమా..!

## (06 - 12 మార్చి "ప్రపంచ గ్లాకోమా వారం" సందర్భంగా)

ప్రకృతి అందాల విందు ఆరగించడానికి రెండు కళ్లు చాలవు. కంటి చూపు ఉన్నపుడే సప్తవర్ణ సింగిడి రంగుల ప్రపంచాన్ని దర్శించవచ్చు. భగవంతుడి సృష్టిని కళ్లారా చూడగలగడమే ఓ అపూర్వమైన ఆస్తి. దృష్టి దోషమున్న అభాగ్యుల జీవితాల్లో కారు చీకట్లే రాజ్యమేలుతాయి. కంటి చూపును పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలను విధిగా తీసుకోవాలి. 'చికిత్స కన్న నివారణే మిన్న' అని భావించాలి. తరుచుగా (కనీసం 2 ఏండ్లకు ఒకసారి) నేత్ర పరీక్షలు చేయించుకుంటూ, ప్రమాదకర అంధత్వ కారణ గ్లాకోమా దుస్థితి నుంచి దూరంగా ఉండే ప్రయత్నాలు చేయాలి. కంటి చూపు క్రమంగా మందగించడంతో ఏర్పడే దృష్టి లోపాన్ని 'గ్లాకోమా' వ్యాధి గుర్తించాలి. ప్రపంచవ్యాప్తంగా అంధత్వానికి కారణమైన 2వ అతి పెద్ద వ్యాధి అయిన గ్లాకోమా అనే నేత్ర సంబంధ లోపాన్ని నివారించడానికి తరుచుగా కంటి పరీక్షలు చేసుకోవడం, తొలి దశలోనే గుర్తించడం, వైద్యంతో నయం చేసుకోవడం జరగాలి. గ్లాకోమా ముదిరితే కంటి చూపు తగ్గిపోతూ, వైద్యులు కూడా నయం చేయలేని నిస్సహాయ దుస్థితికి చేరి, చివరకు కోలుకోలేని అంధత్వం ఆవహిస్తుంది.

'వరల్డ్ ఈజ్ బ్రైట్ - సేవ్ యువర్ సైట్' నినాదం:

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2.3 శాతం ప్రజలు గ్లాకోమా సమస్యతో సతమతం అవుతున్నారని, 4.5 మిలియన్ల గ్లాకోమా రోగులు దృష్టి కోల్పోయారని, 2020 నాటికే వీరి సంఖ్య 11.2 మిలియన్లకు చేరి ఉండవచ్చని అంచనా వేశారు. ఇండియాలో కనీసం 12 మిలియన్ల ప్రజలు గ్లాకోమా సమస్యతో బాధ పడుతున్నారని, వీరిలో 1.2 మిలియన్లు అంధత్వం పొందారని తేలింది. తెలంగాణలో 5 లక్షల గ్లాకోమా బాధితులు ఉన్నారని అంచనా. సాధారణంగా 90 శాతం కేసుల్లో గ్లాకోమా సమస్య ఉందని కూడా తెలియదు. వయసు పెరిగిన కొద్దీ గ్లాకోమా వ్యాధి బారిన పడే అవకాశం పెరుగుతుంది. ఇలాంటి ప్రమాదకర దృష్టి దోష సమస్య తీవ్రతను గుర్తించిన 'ప్రపంచ గ్లాకోమా అసోసియేషన్' నిరంతర కృషితో గ్లాకోమా వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో ప్రతి ఏటా 06 మార్చి నుంచి 12 మార్చి (కొన్ని దేశాల్లో 8 - 14 లేదా 07-13 మార్చి) వరకు 'ప్రపంచ గ్లాకోమా వారం (వరల్డ్ గ్లాకోమా వీక్)' పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. 'ది వరల్డ్ ఈజ్ బ్రైట్, సేవ్ యువర్ సైట్' అనబడే అంశం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

### వయసు పైబడి వారు జాగ్రత్త:

గత దశాబ్ద కాలంగా గ్లాకోమా సంబంధ దృష్టి లోపాన్ని అనుభవిస్తున్న ప్రజల్లో, ముఖ్యంగా వృద్ధులలో, 30 శాతం పెరిగిందని తేలింది. కంటి చూపుకు ప్రధానమైన 'దృష్టి నాడి (ఆప్టిక్ నర్వ్)' దెబ్బతినడం కారణంగా బయట పడే దృష్టి లోపాన్ని గ్లాకోమాగా పిలుస్తారు. నేత్రాలు సక్రమంగా విధులు నిర్వహించడానికి, నేత్ర నిర్దిష్ట ఆకారం నిలవటానికి కనీస నేత్ర పీడనం (11 - 21 యంయం మెర్క్యురీ) అవసరం అవుతుంది. దృష్టి నాడి బలహీన పడడం లేదా దెబ్బతినడంతో నేత్ర పీడనం అతిగా పెరిగినపుడు దృష్టి నాడి దెబ్బతిని కంటి చూపు క్రమంగా తగ్గిపోతూ, సకాలంలో గుర్తించని యెడల శాశ్విత అంధత్వం రావచ్చు. నేత్ర వ్యవస్థలో నిరంతరం నియమిత పరిమాణంలో జల ద్రవాలు ఊరుతూ, కొంత ద్రవం కంటిలోంచి బయటకు వస్తుంది. ఈ జల ద్రవం అవసరం కన్న తక్కువ ఉత్పత్తి అయినపుడు కంటి వ్యాధులకు దారి తీస్తుంది. పుట్టుకతో, నవజాత శిశువుల్లో, చిన్నతనంలోనూ వచ్చే అవకాశం ఉన్న గ్లాకోమా వ్యాధి 40 ఏండ్లు పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. గ్లాకోమా వ్యాధికి తీవ్రమైన లక్షణాలు ఏవీ కనిపించని కారణంగా కంటి నొప్పి లాంటి లక్షణాలు అనుభవంలోకి వచ్చినపుడు నేత్ర వైద్యున్ని సంప్రదించాలి. తరుచుగా కంటి పరీక్షలు చేయించుకోవడం అనే సూత్రమే గ్లాకోమాను ఎదుర్కొనే ఏకైక మార్గమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్లాకోమా వ్యాధిలో దీర్ఘకాలిక (క్రోనిక్), తీవ్రమైన (అక్యూట్) గ్లాకోమా రకాలు ఉన్నాయి. వయస్సు, మానవ జాతి, బిపి, షుగర్, ఇతర వ్యాధులు, కుటుంబ నేపథ్యం, హ్రస్వ దృష్టి లాంటి అంశాలపై దీర్ఘకాలిక గ్లాకోమా ఆధారపడి ఉంటుంది. నేత్ర పీడనం అతిగా పెరిగినపుడు తీవ్రమైన (అక్యూట్) గ్లాకోమా లక్షణాలకు దారి తీస్తూ, అంధత్వం రావచ్చు.

### నిశ్శబ్ద అంధత్వ వ్యాధి - గ్లాకోమా:

గ్లాకోమా సమస్య వచ్చిన తరువాత తిరిగి నయం చేయడం అసాధ్యం కావడంతో ఈ వ్యాధిని 'నిశ్శబ్ద అంధత్వ వ్యాధి' లేదా 'చూపును దోచుకునే దొంగ వ్యాధి'గా వర్ణిస్తారు. తొలి దశలో గ్లాకోమాను గుర్తిస్తే నయం చేసి దృష్టిని కాపాడవచ్చు. వ్యాధి ముదురుతే నయం చేయడం వీలుకాదని తెలుసుకుందాం. తొలి దశలో గుర్తించబడిన రోగులకు కంటి చుక్కలు, ఔషధాలు, శస్త్రచికిత్స విధానంతో నయం చేసే ప్రయత్నాలు చేస్తారు. గ్లాకోమా ప్రమాదం 40 ఏండ్లు దాటిన ప్రజల్లో సాధారణంగా కనిపిస్తాయని తెలుసుకొని, ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి విధిగా నేత్ర పరీక్షలు చేసుకొని గ్లాకోమాకు దూరంగా, వెలుగులకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నం చేద్దాం. ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకపోవడంతో గ్లాకోమా పట్ల ప్రజలకు జాగరూకత అత్యవసరం. ప్రపంచ గ్లాకోమా వారం సందర్భంగా సమాజంలో ఉచిత నేత్ర పరీక్షల నిర్వహణ, గ్లాకోమా రోగులకు అవసర చికిత్స, అవగాహన వేదికలు, ఉపన్యాసాలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం, విద్యాలయాలలో వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం జరగాలి. అదృశ్య శత్రువు గ్లాకోమా, ముందు చూపుతో తరుచుగా పరీక్షలు చేయించుకొని గ్లాకోమాను అంతం చేద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు శంకుస్థాపన..!

## -రేడియాలజీ యూనిట్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు.



సంగారెడ్డి, మార్చి 7 (నేటి నిజం ప్రతినిధి) సోమవారం సంగారెడ్డి లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ యూనిట్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.1.30 కోట్ల తో ఏర్పాటు చేసిన రేడియాలజీ యూనిట్ (హబ్)ను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా డాక్టర్లు సిబ్బంది బాగా పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 83 శాతం ప్రసవాలు జరుగుతున్నా యన్నారు. జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని అభినందించారు. 790 శాతం ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని వెల్ నెస్ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ ఆరోగ్య రక్షకు సంబంధించిన హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించారు.

అనంతరం మెడికల్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. కాలేజీలోని "ఈ" లైబ్రరీని ప్రారంభించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించిన మంత్రి మెడికల్ కాలేజీలో ఉన్న వసతులు, ఇబ్బందులపై విద్యార్థులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 12 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని వివరించారు. మెడికల్ కాలేజీలలో దేశంలో ఎక్కడా లేని విధంగా సీట్లను కేటాయిస్తున్నా మన్నారు. కాలేజీల్లో విద్యార్థులు ఎలాంటి ర్యాగింగ్ లకు పాల్పడవద్దని, ఎవరైనా ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు.

అనంతరం సంగారెడ్డిలోని తారా డిగ్రీ కళాశాలలో అదనపు గదులను ప్రారంభించి విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు.

అనంతరం సంగారెడ్డి బైపాస్ రోడ్డు నుంచి దువా ప్రైవేట్ ఆసుపత్రి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పిమ్మట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మానిక్యం, కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లతా విజయేందర్ రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వాణి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి యోగా 2023 అవార్డుల కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ దరఖాస్తులు/ నామినేషన్లను ఆహ్వానిస్తోంది

న్యూఢిల్లీ, మార్చి 7:ప్రధానమంత్రి యోగా 2023 అవార్డుల కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ దరఖాస్తులు/ నామినేషన్లను ఆహ్వానించింది. ఈ అవార్డు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో యోగా అభివృద్ధి మరియు ప్రోత్సాహం లో ఆదర్శప్రాయమైన సహకారాన్ని గుర్తిస్తుంది. రెండు జాతీయ అవార్డులు భారతీయ సంతతికి చెందిన సంస్థలకు మరియు రెండు అంతర్జాతీయ అవార్డులు భారతీయ/విదేశీ మూలాల సంస్థలకు ఇవ్వబడతాయి. విజేతలను 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (21 జూన్ 2023) నాడు ప్రకటిస్తారు.

2023 సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తులు/నామినేషన్ల ప్రక్రియ ప్రస్తుతం మై గోవ్ (ఓఎఉనీల) ప్లాట్‌ఫారమ్‌లో హోస్ట్ చేయబడింది దీని కోసం లింక్ ఆయుష్ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ మరియు జాతీయ అవార్డుల పోర్టల్‌లో కూడా అందుబాటులో ఉంటుంది. ఈ సంవత్సరం అవార్డుల కోసం దరఖాస్తులు/నామినేషన్ల ప్రక్రియ 31 మార్చి 2023 వరకు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ రెండు అంచెల విధానాన్ని అనుసరిస్తుంది, దీని కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ స్క్రీనింగ్ కమిటీ మరియు జ్యూరీ అనే రెండు కమిటీలను ఏర్పాటు చేస్తుంది. జ్యూరీకి క్యాబినెట్ సెక్రటరీ అధ్యక్షత వహిస్తారు. ప్రధానమంత్రి సలహాదారు, విదేశాంగ కార్యదర్శి, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఇతర సభ్యులు. ఇది అవార్డుల గ్రహీతలను ఖరారు చేయడానికి ఎంపిక మరియు అర్హతల ప్రమాణాలను నిర్ణయిస్తుంది.

ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రపంచవ్యాప్తంగా భారీ సమాజ భాగస్వామ్యాన్ని నిర్ధారించడం ద్వారా ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని యోచిస్తోంది. డబ్ల్యూ హెచ్ ఓ ఎం యోగా యాప్, నమస్తే యాప్, వై బ్రేక్ అప్లికేషన్ మరియు వివిధ ప్రజోపయోగ కార్యకలాపాల ద్వారా మంత్రిత్వ శాఖ యోగా ప్రయోజనాలను ప్రచారం చేస్తుంది. ఐ డీ వై ప్లెడ్జ్, పోల్/సర్వే, ఐ డీ వై జింగిల్, ఐ డీ వై క్విజ్ మరియు "యోగా మై ప్రైడ్" ఫోటోగ్రఫీ కాంటెస్ట్ వంటి వివిధ కార్యకలాపాలను మై గోవ్ (ఓఎఉనీల) ప్లాట్‌ఫారమ్‌లో ప్రారంభించాలని ప్రతిపాదించబడింది.

# అందరికీ అర్థమయ్యేలా రోజువారీవాతావరణ సూచనల జారీపై 'ఐఎండి'కి ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 7:రాబోయే వేసవిలో వాతావరణ ఉష్ణోగ్రతలు, సంబంధిత వివరిణామాలను ఎదుర్కొనడంపై సంసిద్ధతకు సంబంధించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఎల్.కె.మార్గ్‌లో తన నివాసమైన నం.7 భవనంలో తన అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న కొన్ని నెలలపాటు భారత వాతావరణ విభాగం (ఐఎండి) జారీ చేయబోయే వాతావరణ సూచనలతోపాటు ఈ ఏడాది రుతుపవనాలు సాధారణ రీతిలోనే ఉంటాయని అంచనా వేసినట్లు ప్రధానమంత్రికి అధికారులు వివరించారు.

దేశంలో రబీ వంటలపై వాతావరణ ప్రభావం, ప్రధాన పంటల దిగుబడి గురించి కూడా వారు ఆయనకు వివరించారు. అనంతరం సాగునీటి సరఫరా, పశుగ్రాసం, తాగునీటి సరఫరాలపైనా పర్యవేక్షణకు సంబంధించిన ఏర్పాట్లను కూడా ప్రధాని సమీక్షించారు. అలాగే అన్ని రాష్ట్రాల్లోనూ అత్యవసర పరిస్థితుల నిర్వహణకు తగిన సామగ్రి లభ్యత, ఆస్పత్రులలో మౌలిక వసతుల కల్పన తదితరాలపైనా సంబంధిత శాఖల అధికారులు ప్రధానికి విశదీకరించారు. వేసవి ఉష్ణోగ్రతలు, విపరీత పరిస్థితుల నిర్వహణ-ఉపశమన చర్యల సంబంధిత సన్నద్ధత దిశగా దేశమంతటా చేపట్టిన కృషి గురించి కూడా ప్రధానమంత్రికి ఉన్నతాధికారులు తాజా సమాచారం అందజేశారు.

పౌరులు, వైద్య వృత్తి నిపుణులు, పురపాలక-పంచాయతీల పాలక మండళ్లు, అగ్నిమాపక సిబ్బంది వంటి విపత్తు ప్రతిస్పందన బృందాలు వంటి అందరు భాగస్వాముల కోసం విభిన్న అవగాహన సరంజామాను సిద్ధం చేయాల్సిందిగా ప్రధానమంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రత పరిస్థితులను ఎదుర్కోవడంపై బాలల్లో చైతన్యం దిశగాచేపాఠశాలల్లో కొన్ని మల్టీమీడియా ఉపన్యాసాల వంటి ఏర్పాట్లు చేయాలని కూడా ఆయన సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలను తట్టుకునే విధివిధానాల రూపకల్పనతోపాటు చేయదగిన/ చేయకూడని చర్యలేమిటో తెలపాలని కోరారు. ఈ మేరకు వివిధ రూపాల్లో ప్రచారం చేపట్టాలని స్పష్టం చేశారు. ఇందుకు తగినట్లుగా లఘు గీతాలు, చిత్రాలు, కరపత్రాలు తదితర రూపాల్లో ప్రచార సరంజామా తయారు చేయాలని ప్రధానమంత్రి అన్నారు. రోజువారీ వాతావరణ సూచనలను సులభంగా అర్థమయ్యేలా, విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లే విధంగా జారీ చేయాలని ప్రధానమంత్రి 'ఐఎండి'ని ఆదేశించారు. వార్తా చానెళ్లు, ఎఫ్.ఎం. రేడియో తదితర ప్రసార సాధనాల ద్వారా రోజువారీ వాతావరణ సూచనల సమాచారమిస్తూ ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా నిత్యం కొంత సమయం కేటాయించేలా చూడటంపైనా సమావేశం చర్చించింది.

దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రులలో అగ్నిమాపక ఏర్పాట్లపై సమగ్ర తనిఖీ ఆవశ్యకత గురించి ప్రధానమంత్రి అప్రమత్తం చేశారు. అంతేకాకుండా సంబంధిత సిబ్బంది సన్నద్ధత కసరత్తు ద్వారా నిత్యం చురుగ్గా ఉండేవిధంగా చూడాలని ప్రధాని నొక్కి చెప్పారు. అడవుల్లో చెలరేగే కార్చిచ్చును ఆర్పేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. కార్చిచ్చును ఆర్పే సమన్వయ కృషికి సంబంధించి అవసరమైన మేరకు వ్యవస్థాగత మార్పులు చేపట్టడంపైనా సమావేశం చర్చించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి నిల్వలు, పశుగ్రాసం లభ్యతను పర్యవేక్షించాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ప్రధానమంత్రి ఆదేశించారు. వేసవిలో విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడితే అందుకు తగినట్లు ధాన్యం నిల్వలు నిర్వహించాలని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ)కు సమావేశం సూచించింది.

ఈ సమావేశంలో ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి, కేంద్ర మంత్రిమండలి కార్యదర్శితోపాటు హోంశాఖ, ఆరోగ్య-కుటుంబ సంక్షేమశాఖ, వ్యవసాయ-రైతు సంక్షేమశాఖ, భూవిజ్ఞాన శాఖల కార్యదర్శులు, 'ఎన్‌డిఎంఎ' సభ్య కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్ 2024 తొలి ఉన్నతస్థాయి కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర క్రీడల మంత్రి



న్యూఢిల్లీ, మార్చి 7:పారిస్ ఒలింపిక్స్ 2024కు సంబంధించి కేంద్ర సమాచార ఓ ప్రసారశాఖ ఓ యువజన వ్యవహారాలు, క్రీడలు (ఎంవైఎఎస్) మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, ఎంవైఎఎస్ సహాయ మంత్రి శ్రీ నిషిత్ ప్రమాణిక్‌తో కలిసి సోమవారం తొలి ఉన్నత స్థాయి కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎంవైఎఎస్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఎఐ), భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) ప్రతినిధులు హాజరైన ఈ సమావేశం వచ్చే ఏడాది జరుగనున్న పారిస్ ఒలింపిక్స్ రోడ్ మ్యాప్ వివరాలను చర్చించి, ఈ ఏడాది హాంగ్‌ఝౌలో జరుగనున్న ఏషియన్ గేమ్స్ తయారీ గురించిన వివరాలను తెలుసుకున్నారు.

సమావేశం గురించి మాట్లాడుతూ, ఈ ఏడాది హంగఝౌలో భారత్ ఉత్తమంగా రాణించేందుకు ఏషియన్ గేమ్స్‌లో మన క్రీడాకారులు సరిగ్గా ప్రదర్శించేందుకు నిరంతర కృషి జరుగుతోందని మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ చెప్పారు. ఎంఒసి (మిషన్ ఒలింపిక్ సెల్) సభ్యులు వారం వారం సమావేశమవుతున్నారని, క్రమం తప్పకుండా క్రీడాకారులతో బృందాలు టచ్‌లో ఉండి వారి పురోగతిని పరీక్షిస్తున్నారని, ప్రతీదీ క్రమబద్ధంగా ఉందాలేదో చూస్తున్నారని చెప్పారు.

సోమవారం మూల్యాంకన సమావేశం ఈ అంశాలపై జరుగగా, హాజరైన వాటాదారులందరూ ఈ ఆసియా క్రీడలలో భారతదేశం అత్యుత్తమ ప్రదర్శనను కనబరుస్తుందని అంగీకరించారు. అది ప్రభుత్వం కావచ్చు లేదా క్రీడాకారులు అందరూ కూడా ఈ ఆసియా క్రీడలకు సంసిద్ధంగా ఉండేందుకు ప్రతి ప్రయత్నాన్ని చేస్తున్నారని అన్నారు.

# ప్రమాదకరమైన వస్తువుల రవాణాలో తీసుకోవాల్సిన భద్రత చర్యలపై మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, మార్చి 7:జాతీయ ప్రమాణాల రూపకల్పన సంస్థ అయిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్), ప్రమాదకర వస్తువుల రవాణాలో భద్రత చర్యలను పెంచే లక్ష్యంతో ఇటీవల కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది.

'ఐఎస్ 18149:2023 - ప్రమాదకర వస్తువుల రవాణా ? మార్గదర్శకాలు' పేరిట విడుదలైన మార్గదర్శకాలను, బీఐఎస్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ సెక్షనల్ కమిటీ, ఎస్ఎస్‌డి 01 కింద రూపొందించారు. దేశవ్యాప్తంగా ప్రమాదకర వస్తువుల సురక్షిత నిర్వహణ, రవాణా విషయంలో నూతన ప్రామాణికత పాటించేలా ఉండాలని భావిస్తున్నారు. రవాణా పద్ధతుల ప్రామాణీకరణ లక్ష్యంతో, ప్రమాదకర వస్తువులను సురక్షిత పద్ధతిలో రవాణా చేసేలా, ప్రమాదాల అవకాశాన్ని, ప్రజలకు ఓ పర్యావరణానికి హానిని తగ్గించేలా చేయడంలో బీఐఎస్ మార్గదర్శకాలు సహాయపడతాయి. పేలుడు, మండే, విషపూరిత, వ్యాధులను వ్యాప్తి చేసే లక్షణాలు ఉండే ప్రమాదకర పదార్థాలు ఓ వస్తువులు ప్రజా భద్రత, ఆస్తులు, పర్యావరణానికి ప్రమాదం కలిగిస్తాయి. ఇలాంటి వస్తువుల రవాణాలో సంపూర్ణ భద్రత పాటించేలా నిర్ధారించే తగిన చర్యలు కొత్త మార్గదర్శకాల్లో ఉన్నాయి.

భూమి, సముద్రం, జల మార్గాలు, రైలు లేదా వాయు మార్గం వంటి ఏ రూపంలో ప్రమాదకర వస్తువులను రవాణా చేసినా, ఆ ప్రక్రియలో నిర్దిష్ట జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఈ తరహా వస్తువుల విషయంలో పటిష్టమైన ప్యాకేజింగ్, నిర్వహణ, రవాణా సమయంలోనూ నిర్దిష్ట నిర్వహణ చర్యలు తీసుకోవడంతో పాటు, రవాణా ఓ నిర్వహణ చూసుకునే వ్యక్తులకు శిక్షణ కూడా నూతన ప్రమాణంలో ఉన్నాయి.

వస్తువుల వర్గీకరణ, ప్యాకేజింగ్, లేబులింగ్, మార్కింగ్, నిర్వహణ, పత్రాలు, సంబంధిత వ్యక్తుల పాత్ర, శిక్షణ, రవాణా, అత్యవసర చర్యలకు సంబంధించిన నిబంధనలపై మార్గదర్శకాలను ఐఎస్ 18149: 2023 ప్రమాణం అందిస్తుంది. ప్రమాదకర వస్తువులుగా పేర్కొన్నవాటిలో పేలుడు పదార్థాలు, వాయువులు, మండే ద్రవ పదార్థాలు, మండే ఘనపదార్థాలు, ఆక్సీకరణ పదార్థాలు, ఆర్గానిక్ పెరాక్సైడ్‌లు, విషపూరిత ఓ వ్యాధులను వ్యాప్తి చేసే పదార్థాలు, రేడియోధార్మిక పదార్థాలు, ఇతర ప్రమాదకరమైన పదార్థాలు ఉన్నాయి.

ప్రమాదకర వస్తువులను సురక్షితంగా రవాణా చేయడానికి వాహన యజమానులు/రవాణా ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు, రవాణాదార్లు, ఆపరేటర్లు, ప్రమాదకర వస్తువులు/ పదార్థాలను తీసుకెళ్లే డ్రైవర్లు సహా సంబంధిత అన్ని వర్గాలకు మార్గదర్శకాలను అందించడానికి ఈ ప్రమాణాన్ని రూపొందించారు.

# డిమాండ్లు నెరవేర్చకుంటే ఆందోళన బాటే - జగన్‌కు ఉద్యోగుల అల్టీమేటం?.

అమరావతి, మార్చి 7:విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జోష్‌లో ఉన్న ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు కొత్త సమస్యను తీసుకొచ్చాయి. తమ డిమాండ్లు తీర్చాల్సిందేనంటూ అల్టిమేటం ఇచ్చాయి. లేదంటే ఈనెల 9వ తేదీ నుండి వచ్చే నెల 3వ తేదీ వరకూ ఉద్యమ కార్యాచరణకు దిగుతామని ప్రకటించాయి. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే నెల 5వ తేదీన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామంటూ అల్టిమేటం జారీచేశాయి. దీనిపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై ప్రభుత్వం ఆచితూచి అడుగులేస్తోంది. నేడు ప్రభుత్వ ప్రధానకార్యదర్శితో ఉద్యోగ సంఘాల సమా వేశం ఉండబోతోందని తెలుస్తోంది.

కాగా ఇప్పటికే ఒకసారి మంత్రి బొత్స సత్య నారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డితో ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై ఉద్యోగ సంఘాలు పట్టుబడుతున్నాయి. ప్రభుత్వం మాత్రం వేచిచూసే ధోరణి అవలంభిస్తోంది. ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరిపి వారి సమస్యలపట్ల సానుకూలంగా ప్రభుత్వం ఎలా వ్యవహరించ బోతోందన్న అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు పూర్తి స్థాయిలో దృష్టి సారించి వాటిని గెలిచితీరాలన్న ధ్యేయంతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లోనే ఉద్యోగ సంఘాలు ఉద్యమ కార్యాచరణకు దిగడం పట్ల ప్రభుత్వ పెద్దలు కూడా వారిపై కొంత అసంతృప్తితోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగ సంఘాలు గతంలో ఏవైతే డిమాండ్లతో ఉద్యమానికి దిగుతామని ప్రభుత్వానికి చెప్పాయో ఇప్పుడు కూడా అవే డిమాండ్లతో ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని, దీనిపై గతంలోనే ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వ విధానం ఏంటో స్పష్టంగా చెప్పామని ప్రభుత్వంలోని కొంత మంది పెద్దలు చెబుతున్నారు. ఆర్థిక పరమైన అంశాలైనందున వెంటనే కార్యాచరణకు నోచుకోవడం కష్టమన్నట్లుగా ప్రభుత్వ వాదన కనిపిస్తోంది. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారి సమస్యల పట్ల తాము సానుకూలంగానే ఉంటామని ఇప్పటికే సీఎం జగన్ ఉద్యోగ సంఘ నేతలతో పీఆర్సీ విషయంలో జరిగిన సమావేశంలో చెప్పిన సంగతిని కూడా ఇప్పుడు పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ఈనేపథ్యంలో నేడు సీఎస్ డా.కేఎస్ జవహర్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగ సంఘాలతో సమావేశం జరగనున్నట్లు- సమాచారం. ఈ సమావేశం లోనే అన్ని పెండింగ్ అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రధానంగా పదేళ్ల సర్వీసు పూర్తయిన ఉద్యోగుల రెగ్యులర్ అంశం, 13 వేల మందిని రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీ, పెండింగ్ డీఏల చెల్లింపు, సీపీఎస్‌పై ప్రభుత్వ నిర్ణయం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు తదితర అంశాలున్నాయి. ఇవికాకుండా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల అంశానికి సంబంధించి ఎన్నికల కోడ్ ముగిశాక ఒక డీఏ ఇస్తామని ఇప్పటికే ప్రభుత్వం నియమించిన కమిటీ- హామీ ఇచ్చింది. సీపీఎస్‌పై కూడా త్వరలోనే నిర్ణయం ఉంటు-ందని వెల్లడించింది. సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1,600 కేసులను కూడా మాఫీ చేసేందుకు కమిటీ- అంగీకారం తెలిపింది. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల బదిలీలపైనా అంగీకారం తెలియజేసింది. వారికి సర్వీస్ రూల్స్, జాబ్ ఛార్ట్ సిద్ధం చేస్తామని హామీఇచ్చింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం భూ కేటాయింపులు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. వీటన్నింటినీ అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు పట్టుబడుతున్న క్రమంలోనే ప్రభుత్వం సీఎస్ నేతృత్వంలో ఉద్యోగ సంఘాలతో మంగళవారం భేటీ ఏర్పాటుచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

తమసమస్యలను పరిష్కరించాలని, సీపీఎస్‌ను అమలు చేయాలంటూ ఈనెల 9 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నట్లు- ఏపీజేఏసీ అమ రావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రకటిం ?చారు. ఈమేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను నాలుగేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శిం చారు.



# ప్రభుత్వం అవలంబిస్తున్న సంపూర్ణ అభివృద్ధి వైఖరి పెద్ద ఎత్తున ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మార్చి 7:జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం హోలీ పండుగ దగ్గర పడింది మరి గుజరాత్ రోజ్ గార్ మేళా యొక్క నిర్వహణ నియామక లేఖల ను అందుకొనే వారి సంబురాల ను రెండింతలు చేసివేస్తుంది అన్నారు. రోజ్ గార్ మేళా గుజరాత్ లో జరుగుతూ ఉండటం ఇది రెండోసారి అని ప్రధాన మంత్రి పేర్కొంటూ, యువతీ యువకుల కు నిరంతర అవకాశాల కల్పన కు, మరి దేశం అభివృద్ధి లో వారి యొక్క సామర్థ్యాన్ని వినియోగించుకోవడం లో ప్రభుత్వం యొక్క నిబద్ధత ను గురించి ప్రముఖం గా ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం లో మరియు ఎన్ డిఎ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల లో అన్ని విభాగాలు గరిష్ఠ సంఖ్య లో ఉద్యోగాల ను ఇవ్వడం కోసం నిరంతరాయం గా శ్రమిస్తున్నాయంటూ ప్రధాన మంత్రి ప్రసన్నత ను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వాని కి తోడు, ఎన్ డిఎ అధికారం లో ఉన్న 14 రాష్ట్రాల లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల లో ఉద్యోగ మేళాలు క్రమం తప్పక జరుగుతూ ఉన్నాయి అని ప్రధాన మంత్రి తెలియ జేశారు. కొత్త బాధ్యత ను భుజాని కి ఎత్తుకొంటున్న యువత 'అమృత కాలం' లోని సంకల్పాల ను నెరవేర్చే దిశ లో పూర్తి సమర్పణ భావం తోను, నిష్ఠ తోను దోహదపడతారన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు.

గడచిన 5 సంవత్సరాల లో ఉపాధి కల్పన కేంద్రం ద్వారా వివిధ రంగాల లో కొలువుల ను పొందిన 18 లక్షల మంది యువతీ యువకుల కు తోడు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ను సంపాదించిన యువతీ యువకుల సంఖ్య 1.5 లక్షల కు పైబడింది అని ప్రధాన మంత్రి వెల్లడించారు. గుజరాత్ ప్రభుత్వం ఒక రిక్రూట్ మెంట్ కేలండర్ ను తయారు చేసి, నిర్ణీత కాలం లోపల నియామక ప్రక్రియ ను ముగించింది అని కూడా ఆయన చెప్పారు. ఈ సంవత్సరం లో రాష్ట్ర ప్రభుత్వం లో 25 వేల మంది కి పైగా యువతీ యువకుల కు నౌకరీలను ఇచ్చేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి అని ప్రధాన మంత్రి చెపుతూ, యావత్తు నియామక ప్రక్రియ ను సాంకేతిక విజ్ఞానం సహాయం తీసుకొని పారదర్శకం గా మలచడమైందన్నారు.

దీని లో భాగం గా వేరు వేరు డిజిటల్ ప్లాట్ ఫార్మ్ స్, మొబైల్ ఏప్స్, ఇంకా వెబ్ పోర్టల్స్ ను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు.

యువత కోసం కొత్త అవకాశాల ను ఇవ్వడం లో ప్రస్తుత ప్రభుత్వం యొక్క ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాల సంబంధి ప్రాజెక్టులు, అభివృద్ధి సంబంధి ప్రాజెక్టుల ద్వారా ను, తయారీ ని ప్రోత్సహించడం ద్వారా ను దేశం లో స్వతంత్రోపాధి కల్పన కు సరి అయినటువంటి వాతావరణాన్ని ఏర్పరచడం ద్వారా ను ప్రత్యక్ష ఉపాధి కల్పన మరియు పరోక్ష ఉపాధి కల్పన లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాన్ని అవలంభించాలి అని ప్రధాన మంత్రి అన్నారు. ఉద్యోగాల స్వభావం లో చోటు చేసుకొంటున్న మార్పుల కు అనుగుణం గా యువతీ యువకుల కు పూచీకత్తు తో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించడం తో పాటు, నైపుణ్యాభివృద్ధి మీద కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటోందని ఆయన వెల్లడించారు.

"ఎప్పుడైతే అభివృద్ధి తాలూకు చక్రాలు కదులుతూ ఉన్నాయో, అప్పుడు ప్రతి రంగం లో ఉద్యోగ అవకాశాలు అందివస్తాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. మౌలిక సదుపాయాలు, సమాచార సంబంధి సాంకేతిక విజ్ఞానం లతో పాటు దేశం లోని ఇతర రంగాల లో ప్రాజెక్టుల అభివృద్ధి కై లక్షల కొద్దీ రూపాయల ను వెచ్చించడం జరుగుతోంది అని ఆయన నొక్కి చెప్పారు. ఒక గుజరాత్ లోనే ప్రస్తుతం 1.25 లక్షల కోట్ల రూపాయలు విలువైన పథకాలు అమలవుతున్నాయి, అంతేకాదు ఈ సంవత్సరం బడ్జెటు లో మౌలిక సదుపాయాల కు గాను 10 లక్షల కోట్ల రూపాయల ను ఇవ్వాలని ప్రతిపాదించడమైందని ఆయన తెలిపారు.

"రాబోయే కాలం లో భారతదేశం అతి పెద్ద తయారీ కేంద్రం గా అవుతుంది అని ప్రపంచం అంతటా ఉన్నటువంటి నిపుణులు నమ్ముతున్నారు" అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం లో ఈ విధమైన క్రాంతి కి నాయకత్వం వహించేది యువతే అని ఆయన స్పష్టం చేశారు. గుజరాత్ లోని దాహోద్ లో ఇరవై వేల కోట్ల రూపాయల పెట్టుబడి తో రైల్ వే ఎన్ జిన్ ఫ్యాక్టరీ ని నిర్మించడం జరుగుతోంది, సమీప భవిష్యత్తు లో ఈ ప్రాంతం సెమికండక్టర్ లకు ఒక పెద్ద కేంద్రం కూడా కాబోతోంది అని ఆయన వివరించారు.

" ఎత్తున ఉపాధి ని కల్పించాలి అనేది ప్రభుత్వం యొక్క అభివృద్ధి సంబంధి సమగ్ర వైఖరి" అని ప్రధాన మంత్రి అన్నారు. స్టార్ట్-అప్స్ కు ప్రోత్సాహాన్ని అందించేటటువంటి ఒక ఇకోసిస్టమ్ ను రూపొందించేందుకు విధాన కల్పన స్థాయి లో ముఖ్యమైన మార్పులు జరిగాయి అని ఆయన అన్నారు. దేశం లో ప్రస్తుతం తొంభై వేల కు పైగా స్టార్ట్-అప్స్ ఉన్నాయి అని ఆయన తెలిపారు. వీటి ద్వారా ఉద్యోగ అవకాశాల కల్పన సంభవిస్తోంది. అంతేకాకుండా, లక్షల కొద్దీ యువతీ యువకుల కు స్వతంత్రోపాధి దిశ లో ప్రేరణ లభిస్తున్నది అని ఆయన వివరించారు. "బ్యాంకు పూచీకత్తు లేకుండానే ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ఇస్తున్నది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో ఆయన ముద్ర యోజన గురించి మరియు స్టాండ్ అప్ ఇండియా పథకాన్ని గురించి తెలియ జేశారు. స్వయం సహాయ సమూహం లో చేరడం ద్వారా మహిళ లు వారి కాళ్ళ మీద వారు దృఢం గా నిలబడగలుగుతున్నారు అని కూడా ఆయన అన్నారు. ప్రభుత్వం వైపు నుండి వందల కోట్ల కొద్దీ రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇవ్వడం జరుగుతోందన్నారు.

దేశం లోని కొత్త అవకాశాల కోసం నైపుణ్యం కలిగినటువంటి శ్రమశక్తి ని పెద్ద ఎత్తున తయారు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రధాన మంత్రి అంటూ, భారతదేశాని కి ప్రపంచం లో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ అయ్యే సంభావ్యత ఉందన్నారు. నైపుణ్య అభివృద్ధి ద్వారా సమాజం లోని ప్రతి ఒక్క వర్గం లాభపడాలి అనేదే ప్రభుత్వం యొక్క ప్రయాస గా ఉంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఇది ప్రతి ప్రాంతం లో దళితుల కు, ఆదరణ కు నోచుకోకుండా మిగిలిపోయినటువంటి వర్గాల కు, ఆదివాసీల కు మరియు మహిళల కు సమానమైన అవకాశాన్ని కల్పిస్తోంది అని ఆయన అన్నారు. "యువత లో నైపుణ్యాభివృద్ధి కి ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. పిఎమ్ కౌశల్ వికాస్ యోజన లో భాగం గా 30 స్కిల్ ఇండియా ఇంటర్ నేశనల్ సెంటర్స్ ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ సెంటర్స్ లో యువత కు నవతరం సాంకేతిక విజ్ఞానం ద్వారా శిక్షణ ను ఇవ్వడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి వివరించారు. చిన్న చేతివృత్తి కళాకారుల కు శిక్షణ ను ఇచ్చే పిఎమ్ విశ్వకర్మ యోజన ను గురించి ఆయన మాట్లాడుతూ, దీని ద్వారా చిన్న వ్యాపారాల తో అనుబంధం కలిగిన వ్యక్తులు ప్రపంచ బజారు లోకి అడుగిడే విధం గా ఒక ప్రధానమైన ద్వారాన్ని వారి కి అందించడం జరుగుతుంది అని వివరించారు. కొలువుల స్వభావం మారుతూ ఉన్నందువల్ల తదనుగుణం గా యువత ను నిరంతరం సన్నద్ధం చేయడం లో పారిశ్రామిక శిక్షణ సంస్థల పాత్ర గురించి ప్రధాన మంత్రి స్పష్టం చేస్తూ, ఐటిఐ ల సంఖ్య నిలకడ గా పెరుగుతున్నది, గుజరాత్ లో ఐటిఐ లలో సీట్ లు అధికం అవుతున్నాయి అని పేర్కొన్నారు. "గుజరాత్ లో సుమారు 600 ఐటిఐ లలో దాదాపుగా 2 లక్షల సీటు లు ఉన్నాయి. వాటిలో వేరు వేరు నైపుణ్యాల కు గాను శిక్షణ ను అందించడం జరుగుతోంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ లో ఐటిఐ ల ఏర్పాటు ఎంతో బాగుంది అని అంటూ ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఉద్యోగ కల్పన కు సంబంధించిన ప్రతి అవకాశాన్ని అభివృద్ధి పరచడం పట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటోందని, అదే స్వాతంత్ర్యం అనంతరం అయితే దశాబ్దాల పాటు ఈ విషయాన్ని చిన్నచూపు చూడడం జరిగిందని ప్రధాన మంత్రి అన్నారు. కేవడియా-ఆటా నగర్ లో యూనిటీ మాల్ మాదిరి గా ప్రతి రాష్ట్రం లో ఒక యూనిటీ మాల్ ను మరియు 50 కొత్త పర్యాటక కేంద్రా లను అభివృద్ధి చేయడం జరుతుంది అని బడ్జెటు లో ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. దేశం అంతటా తయారు అవుతున్న విశిష్ట ఉత్పాదనల ను ఈ మాల్ ల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏకలవ్య పాఠశాల ల్లో దాదాపు గా 40 వేల మంది ఉపాధ్యాయుల ను నియమించడం కోసం ఒక కార్యక్రమాన్ని కూడా తీసుకోవడం జరిగింది అని ఆయన వివరించారు.

ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలి అనేది యువత కు ఏకైక లక్ష్యం అయినప్పుడు వారి వ్యక్తిత్వ అభివృద్ధి ఆగిపోతుంది అని ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు సందర్భం లో హెచ్చరించారు. కఠోర శ్రమ మరియు సమర్పణ భావం.. ఇవి వారి ని ఇక్కడ కు తీసుకు వచ్చాయి. ఏదైనా కొత్త దానిని నేర్చుకొందాము అనేటటువంటి కోరిక వారి ని వారి జీవన పర్యంతం ముందుకు సాగిపోయేటట్లు గా తోడ్పడుతుంది అని ఆయన నొక్కి చెప్పారు. కర్మయోగి భారత్ ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ లో ఉన్న వేరు వేరు ఆన్ లైన్ కోర్సుల ను చాలా వరకు సద్వినియోగ పరచుకోవలసింది గా యువత కు ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. "మీకు ఉద్యోగం ఎక్కడ లభించినప్పటి కీ, మీ యొక్క నైపుణ్యాని కి మెరుగులు పెట్టుకోవడం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ ను వహించండి. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి మరింత మెరుగైన శిక్షణ ను అందుకొంటూ ఉండాలి అనేదే మా యొక్క ప్రభుత్వం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

## బికనీర్ ఐసీఏఆర్ జాతీయ పరిశోధనా కేంద్రంలో ఒంటె ఉత్పత్తుల ప్రాసెసింగ్, వినియోగం, శిక్షణా కేంద్రాన్ని ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 7:బికనీర్ ఐసీఏఆర్ జాతీయ పరిశోధనా కేంద్రంలో ఒంటె ఉత్పత్తుల ప్రాసెసింగ్, వినియోగం, శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా

రాజస్థాన్‌లోని బికనీర్ ఐసీఎంఆర్ జాతీయ పరిశోధనా కేంద్రంలో ఒంటె ఉత్పత్తుల ప్రాసెసింగ్, వినియోగం, శిక్షణా కేంద్రాన్ని కేంద్ర మత్స్య,పశు సంవర్ధక,పాడి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా నిన్న ప్రారంభించారు. ప్రముఖ పరిశోధనా సంస్థగా గుర్తింపు పొందిన బికనీర్ ఐసీఏఆర్ కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలో వ్యవసాయ పరిశోధన,విద్యా విభాగం కింద స్వయం ప్రతిపత్తి గల సంస్థగా పనిచేస్తోంది. అతి తక్కువ వర్షపాతం, తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల అభివృద్ధిలో ఒంటెలు కీలక పాత్ర పోషిస్తాయని గుర్తించిన ప్రభుత్వం 1984 జూలై 5 న ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో బికనీర్ వద్ద ఒంటెల ప్రాజెక్ట్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ 1995 సెప్టెంబర్ 20న నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ కేమెల్ (ఔఖీఅఅ)గా అప్‌గ్రేడ్ అయ్యింది.

బికనీర్ లోని ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలలో ఒకటి గా గుర్తింపు పొందిన ఈ కేంద్రం పర్యాటక పుస్తకంలో చేర్చబడింది. ఎడారి పర్యావరణ వ్యవస్థ లో ఒంటెల అభివృద్ధి, ఒంటెలపై జరుగుతున్న పరిశోధన అంశాలను సందర్శకులకు తెలియజేయడానికి కేంద్రంలో ఒక మ్యూజియం ఏర్పాటయింది. ప్రతి సంవత్సరం దేశ, విదేశాలకు చెందిన వేలాది మంది పర్యాటకులు ఈ కేంద్రాన్ని సందర్శిస్తున్నారు.

ఈ రంగం కలిగి ఉన్న అపారమైన అవకాశాలను పరిగణనలోకి తీసుకొని కేంద్రంలో ఉత్పత్తుల ప్రాసెసింగ్, వినియోగం,శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు.

పర్యటనలో భాగంగా శ్రీ రూపాలా పశుపోషకులతో మాట్లాడారు. కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు, నిపుణులతో వివిధ అంశాలపై చర్చలు జరిపిన కేంద్ర మంత్రి కేంద్రంలో సౌకర్యాలు పరిశీలించారు. ప్రాసెసింగ్ విభాగం ప్రాముఖ్యత, కేంద్రం వల్ల పశుపోషకులు కలిగే ప్రయోజనాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.

శిక్షణ విభాగాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడిన శ్రీ పర్షోత్తమ్ రూపాల మాట్లాడుతూ, 'ఆర్థికాభివృద్ధి సాధన, గ్రామీణ ప్రాంత ప్రజల ఆదాయాన్ని పెంపొందించే అంశంలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తోంది. పశుసంవర్ధక రంగం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ రంగంలో సాంకేతిక వినియోగం , ప్రభుత్వ పెట్టుబడులు , విధాన సంస్కరణలు ఎక్కువగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ కేంద్రం వల్ల రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పశుపోషణ వర్గాలకు మాత్రమే కాకుండా భారతదేశం మొత్తానికి ప్రయోజనం కలుగుతుంది' అని కేంద్ర మంత్రి అన్నారు. పశు సంవర్ధక రంగం అభివృద్ధి సాధించేలా చూడడానికి సంబంధిత వర్గాలతో కలిసి మంత్రిత్వ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు.

శ్రీ పర్షోత్తం రూపాలా రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవ్‌కు హాజరైన వివిధ ప్రముఖులతో మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల దేశ సంస్కృతి విశిష్టత తెలుస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను ఒక వేదికపైకి తీసుకు వచ్చి వారి భావాలు, అభిప్రాయాలు వెల్లడించడానికి అవకాశం కలిగించి ఆలోచనల మార్పిడికి వీలు కల్పిస్తామని శ్రీ రూపాలా అన్నారు.

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ సంస్కృతి మహోత్సవ్‌ను కూడా మంత్రి సందర్శించారు. దేశ సంప్రదాయం, సంస్కృతి, వారసత్వం వైవిధ్యం తెలియజేసే విధంగా 2015లో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాతీయ సాంస్కృతిక మహోత్సవ్ కార్యక్రమాన్ని రూపొందించింది. భారతీయ వారసత్వం సంరక్షణతో పాటు వారసత్వ విలువలను, ప్రోత్సహించడం, యువతరానికి వారసత్వ విలువలు తెలియజేసి వారికి స్ఫూర్తి కలిగించే విధంగా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. భారతదేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ, గిరిజన, సాంప్రదాయ జానపద, ప్రసిద్ధ కళారూపాలను మహోత్సవ్ లో ప్రదర్శిస్తున్నారు. దాదాపు 1000 మందికి మించిన కళాకారులు, ఛేతి వృతి నిపుణులు (స్వయం-సహాయక బృందాలు, వ్యవస్థాపకులు) మహోత్సవ్ లో పాల్గొంటున్నారు. ఫడ్ పెయింటింగ్స్ (దేవ్‌నారాయణజీ, పాబూజీ, రామ్‌దేయోజీ మరియు కర్ణి మాత) ప్రత్యేక ప్రదర్శన మహోత్సవంలో ఆకర్షణీయంగా నిలిచింది. పద్మశ్రీ హన్స్ రాజ్ హన్స్, మాలినీ అవస్తి, మైథిలీ ఠాకూర్, గులాబో సపేరా వంటి ప్రముఖ కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.

## ఋణాలు అందిస్తేనే బ్యాంకులకు సార్థకత చేకూరుతుంది- ఎంపి వల్లభనేని బాలశౌరి



అమరావతి, మార్చి 7: అర్హులైన వారికి ఋణాలు అందిస్తేనే బ్యాంకులకు సార్థకత చేకూరుతుందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, చైర్మన్-సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ (లోక్ సభ) వల్లభనేని బాలశౌరి అన్నారు. సోమవారం ఆయన కృత్తివెన్ను మండలం, చినగొల్లపాలెం గ్రామంలో నిర్మించిన కెనరా బ్యాంకు నూతన శాఖతో పాటు ఏటీఎమ్ లను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ పి.జాషువా, కెనరా బ్యాంకు ఎండి, సీఈఓ కే.సత్యనారాయణరాజు లతో కలసి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ సభలో మాట్లాడుతూ ఎక్కడైతే బ్యాంకు ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తర్వాత రెండో అతిపెద్ద బ్యాంకుగా పది వేల కోట్ల లాభాలతో ముందుకెళ్తున్న కెనరా బ్యాంకు, అభ్యర్ధన మేరకు చినగొల్లపాలెంలో తమ 638వ నూతన శాఖను ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ ఎండి, సీఈవో కృషి అభినందనీయమని కొనియాడారు. ఏ వ్యాపారవేత్త అయినా అభివృద్ధి చెందారంటే అది బ్యాంకుల సహకారవేనని, ఈ పరిసర ప్రాంతంలో వ్యాపారం చేసుకునే వారికి కెనరా బ్యాంకు తన సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య బ్యాంకును స్థాపించి లక్షల మందికి ఉద్యోగాలను కల్పించి వ్యాపారవేత్తల అభివృద్ధికి కృషి చేశారని, దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1969లో బ్యాంకులను జాతీయకరణ చేసి సమాజ ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## జీఓ 59 కింద 471 మంది లబ్ధిదారులకు ఇంటి స్థల రిజిస్ట్రేషన్ దస్తావేజులను పంపిణీ చేసిన మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి, మార్చి 7 (నేటి నిజం ప్రతినిధి) తెలిసో తెలియకో పేదలు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారికి జీఓ 59 కింద ఇంటి స్థల రిజిస్ట్రేషన్ దస్తావేజులను అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు అన్నారు.

సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మంత్రి పలు అభివద్ది కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

ఆడిటోరియంలో జీఓ 59 లబ్దిదారులు 471 మందికి ఇంటి స్థల రిజిస్ట్రేషన్ దస్తావేజులను పంపిణీ చేశారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఆక్రమణ చేసుకుని ఇండ్లు కట్టుకున్నవారికి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును తీసుకుని వారికి ఇంటి రిజిస్ట్రేషన్ దస్తావేజులను అందిస్తున్నామన్నారు. గతంలో పేదలందరికీ జీఓ 58 కింద పట్టాలిచ్చామన్నారు. మరో అవకాశం ఇవ్వాలని వచ్చిన విజ్ఞప్తుల మేరకు మరో అవకాశం ఇచ్చామన్నారు. జీవో 58 కింద 833 మందికి, జీవో 59 కింద 471 మందికి దస్తావేజులు పంపిణీ చేసి హక్కు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

ధరణి కార్యక్రమం ద్వారా భూముల క్రయవిక్రయాలు సులభతరం అయ్యాయన్నారు. భూముల సమస్యలు లేకుండా ధరణీ ద్వారా పరిష్కరించామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామన్నారు. అవగాహన రాహిత్యంతో కొందరు దరణీని రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారని, ధరణీ రద్దు చేయడం అంటే ఆక్రమణలను ప్రోత్సహించడమేనన్నారు. ధరణితో అవినీతి తగ్గిందని పేదలకు ఎంతో మంచి జరిగిందన్నారు తమ మండలంలోని క్రయవిక్రయాలు

## కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్‌గా (సీజీఏ) బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎస్.ఎస్. దూబే



న్యూఢిల్లీ, మార్చి 7:కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్‌గా (సీజీఏ) శ్రీ ఎస్.ఎస్. దూబే ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 28వ కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్‌గా శ్రీ దూబే విధులు నిర్వర్తిస్తారు.

1989 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ సివిల్ అకౌంట్స్ సర్వీస్ (ఐసీఏఎస్) అధికారి శ్రీ దూబే. 06 మార్చి 2023 నుంచి అమలులోకి వచ్చేలా కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్‌గా నియమితులయ్యారు. సీజీఏగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పీఎఫ్ఎంఎస్) అడిషనల్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్‌గా సేవలు అందించారు.

అంతకుముందు, కేంద్ర గృహ నిర్మాణ ఒ పట్టణ వ్యవహారాల శాఖలో, పారిశ్రామిక విధానం ఒప్రోత్సాహం విభాగంలో చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్‌గా, పర్యావరణ ఒ అటవీ మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రెవెన్యూ విభాగం, సరఫరాల విభాగంలో కంట్రోలర్/డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్‌గా, బడ్జెటింగ్, అకౌంటింగ్, చెల్లింపులు, అంతర్గత ఆడిట్ మొదలైనలో ఇన్‌ఛార్జ్‌గా శ్రీ దూబే బాధ్యతలు నిర్వహించారు. దేవస్‌లోని బ్యాంక్ నోట్ ప్రెస్‌లో ఫైనాన్షియల్ అడ్వైజర్ ఒ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌గా కూడా పనిచేశాడు.

కేంద్ర ప్రభుత్వ డిప్యుటేషన్ మీద గృహ నిర్మాణ ఒ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ ఒ ఆర్థిక సలహాదారుగా శ్రీ దూబే పని చేశారు. ఆహారం, వినియోగదారుల వ్యవహారాలు ఒ ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖలో డిప్యూటీ సెక్రటరీ/డైరెక్టర్‌గా కూడా విధులు నిర్వర్తించారు. లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్), సీడబ్ల్యూసీని (పీఎస్‌యూ) పర్యవేక్షించారు.

ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ వంటి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ఎబీసీసీ, హుడ్కో, అనేక రాష్ట్రాల మెట్రో రైల్ కార్పొరేషన్ల బోర్డుల్లో శ్రీ దూబే భారత ప్రభుత్వ నామినీ డైరెక్టర్‌గా సేవలు అందించారు.

శ్రీ దూబేకు ఐక్యరాజ్యసమితిలో ఐదు సంవత్సరాల అంతర్జాతీయ అనుభవం కూడా ఉంది. ఐక్యరాజ్యమితి ప్రపంచ ఆహార పథకం కోసం న్యూదిల్లీలో సేకరణలు ఒ రవాణా అధిపతిగా సేవలు అందించారు.

కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) అంటే అకౌంటింగ్ విషయాలపై కేంద్ర ప్రభుత్వానికి 'ముఖ్య సలహాదారు'. సాంకేతికంగా మంచి మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ వ్యవస్థను స్థాపించడం, నిర్వహించడం, కేంద్ర ప్రభుత్వ ఖాతాల తయారీ ఒ సమర్పణకు సీజీఏ బాధ్యత వహిస్తుంది. ఖజానా నియంత్రణ, కేంద్ర ప్రభుత్వం కోసం అంతర్గత ఆడిట్‌ల నిర్వహణను కూడా సీజీఏ చూసుకుంటుంది.

## 'ఆరోగ్యం మరియు వైద్య పరిశోధన' అనే అంశంపై ఏర్పాటైన బడ్జెటు అనంతర వెబినార్

న్యూఢిల్లీ, మార్చి 7:'ఆరోగ్యం మరియు వైద్య సంబంధి పరిశోధన' అనే అంశం పై ఏర్పాటైన బడ్జెటు అనంతర వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావంతమైనటువంటి రీతి లో అమలు పరచడం కోసం ప్రభుత్వం ఆలోచనల ను మరియు సూచనల ను ఆహ్వానిస్తూ ఏర్పాటు చేస్తున్న బడ్జెటు అనంతర వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ తొమ్మిదో వెబినార్.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారి ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఆరోగ్య సంరక్షణ ను కోవిడ్ కు ముందు మరియు కోవిడ్ కు తరువాతి కోణాల లో పరిశీలించవచ్చును అని పేర్కొన్నారు. మహమ్మారి సమృద్ధియుక్త దేశాల ను సైతం పరీక్షించింది అని ఆయన అన్నారు. ఈ మహమ్మారి ఆరోగ్యం విషయం లో ప్రపంచ దేశాల అప్రమత్తత పట్ల తన దృష్టి ని కేంద్రీకరించగా భారతదేశం ఒక అడుగు ముందుకు వేసి, వెల్ నెస్ పట్ల శ్రద్ధ వహించింది అని ఆయన అన్నారు. "ఈ కారణం గానే మనం ప్రపంచం ఎదుట ఒక దృష్టికోణాన్ని నిలిపాం. అది - 'ఒక భూమి, ఒక ఆరోగ్యం' అనేది. ప్రాణులు అన్నిటికి అంటే - మానవులు, పశువులు లేదా మొక్కలు అన్న మాట- కీ సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ను అందించడం ఈ దృష్టికోణం లో భాగం గా ఉంది." అని ప్రధాన మంత్రి వివరించారు.

మహమ్మారి కాలం లో సప్లయ్ చైన్ కు సంబంధించిన పాఠాల ను నేర్చుకోవడం జరిగింది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, మరి అది ఒక గొప్ప ఆందోళనకరమైనటువంటి అంశం గా మారింది అన్నారు. మహమ్మారి దాని శిఖర స్థాయి ని చేరుకొన్న కాలం లో మందులు, టీకామందు లు, చికిత్స కు అవసరమైన పరికరాల వంటి ప్రాణ రక్షక సామగ్రి ని ఆయుధాల వలె భావించడం శోచనీయం అని ఆయన అన్నారు. ఇదివరకటి సంవత్సరాల బడ్జెటుల లో భారతదేశం విదేశాల పైన ఆధారపడుతూ ఉండడాన్ని తగ్గించడానికి అదే పని గా ప్రభుత్వం ప్రయత్నిస్తూ వచ్చింది, ఈ విషయం లో స్టేక్ హోల్డర్స్ అందరికి పాత్ర ఉందని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు.

స్వాతంత్ర్యం అనంతర కాలం లో దశాబ్దాల తరబడి ఆరోగ్యం విషయం లో ఒక సమగ్రమైన దీర్ఘకాలిక దార్శనికత లోపించింది అని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఆరోగ్యం అనే విషయాన్ని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కు ఒక్కదానికే పరిమితం చేయడం కంటే దాని ని యావత్తు ప్రభుత్వ వైఖరి గా ప్రస్తుతం నేను ముందుకు తీసుకు పోతున్నాం అని ప్రధాన మంత్రి అన్నారు. "వైద్య చికిత్స అనేది తక్కువ ఖర్చు లో అందుబాటు లో ఉండేటట్లు చూడడం మా ప్రభుత్వ అత్యున్నత ప్రాథమ్యం గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం లో భాగం గా అందజేసిన ఉచిత చికిత్స ల కారణం గా పేద రోగుల కు దాదాపు గా ఎనభై వేల కోట్ల రూపాయలు మిగిలాయి అని ఆయన వెల్లడించారు. రేపటి రోజు న అంటే మార్చి నెల 7వ తేదీ 'జన్ ఔషధి దివస్' గా పాటించడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి తెలియజేస్తూ, దేశం అంతటా పేదలు మరియు మధ్యతరగతి ప్రజల కు 9,000 జన్ ఔషధి కేంద్రాల నుండి తక్కువ ఖర్చు లో మందుల ను అందించినందువల్ల దాదాపు గా ఇరవై వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయి అని వివరించారు. అంటే, ఈ రెండు పథకాల తోనే పౌరుల కు ఒక లక్ష కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని అర్థం.

తీవ్రమైన జబ్బుల కు చికిత్స చేయాలి అంటే బలమైన ఆరోగ్య రంగ సంబంధి మౌలిక సదుపాయాల ను సమకూర్చుకోవడం ముఖ్యం అని ప్రధాన మంత్రి చెప్పారు. ప్రభుత్వానికి అతి ముఖ్యమైన అంశాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, దేశవ్యాప్తం గా జనావాసాల కు దగ్గరి ప్రాంతాల లో 1.5 లక్షల కు పైచిలుకు సంఖ్య లో ఆరోగ్య కేంద్రాల ను అభివృద్ధి పరచడం జరుగుతున్నది. వీటి ఉద్దేశ్యం పరీక్ష కేంద్రాల ను మరియు ప్రథమ చికిత్స ను అందుబాటు లోకి తీసుకురావడమే అని ఆయన అన్నారు. మధుమేహం, కేన్సర్, ఇంకా గుండె సంబంధి సమస్యల వంటి గంభీరమైన రుగ్మతల ను పసిగట్టడాని కి అవసరం అయ్యేటటువంటి సదుపాయాలు సైతం ఈ కేంద్రాల లో అందుబాటు లోకి వస్తాయి అని ఆయన చెప్పారు. క్రిటికల్ హెల్థ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను చిన్న పట్టణాల కు మరియు పల్లెల కు అందుబాటు లోకి తీసుకు రావడం జరుగుతున్నది. ఇది కొత్త ఆసుపత్రుల సంఖ్య పెరిగేందుకు మాత్రమే కాకుండా, ఒక నవీనమైనటువంటి మరియు సంపూర్ణమైనటువంటి హెల్థ్ ఇకోసిస్టమ్ ను కూడా ఏర్పరుస్తున్నది అని ప్రధాన మంత్రి వివరించారు. ఫలితం గా ఇది ఆరోగ్య రంగంలోని నవ పారిశ్రామికవేత్తల కు, ఇన్వెస్టర్ లకు మరియు వృత్తి నైపుణ్యం కలిగిన వర్గాల కు అనేక అవకాశాల ను కల్పిస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆరోగ్య రంగం లో మానవ వనరుల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, గడచిన కొన్ని సంవత్సరాల లో 260 కి పైగా కొత్త వైద్య కళాశాల లను ఆరంభించడమైంది అని తెలియ జేశారు. ఇది 2014 వ సంవత్సరం తో పోల్చి చూసినప్పుడు స్నాతక వైద్య కోర్సులు మరియు స్నాతకోత్తర వైద్య కోర్సుల లో మెడికల్ సీట్ ల సంఖ్య ను రెండింతలు చేసింది అని ఆయన వివరించారు. ఈ సంవత్సరం బడ్జెటు లో నర్సింగ్ రంగం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. "వైద్య కళాశాల లకు దగ్గరి ప్రాంతాల లో 157 నర్సింగ్ కళాశాల లను తెరవడం వైద్య చికిత్స రంగ సంబంధి మానవ వనరుల పరం గా తీసుకొన్నటువంటి ఒక పెద్ద నిర్ణయం. ఇది ఒక్క దేశీయ అవసరాల ను తీర్చడం మాత్రమే కాదు, ప్రపంచ దేశాల అవసరాల ను తీర్చడం లోనూ ఉపయోగకరం అయ్యేందుకు అవకాశం ఉంది" అని ఆయన అన్నారు.

వైద్య సంబంధి సేవల ను మరింత మంది కి చౌక గా అందుబాటు లోకి తీసుకుపోతుండడం లో సాంకేతిక విజ్ఞానం యొక్క పాత్ర ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించారు. ఈ రంగం లో సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించడం పై ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందన్నారు. "డిజిటల్ హెల్థ్ ఐడి సౌకర్యం ద్వారా పౌరుల కు సరి అయిన కాలం లో ఆరోగ్య సంరక్షణ ను అందించాలి అని వేం కోరుకొంటున్నాం. ఇ-సంజీవని వంటి పథకాల సాయం తో పది కోట్ల మంది ఈసరికే టెలికన్సల్టేశన్ ప్రయోజనాన్ని అందుకొన్నారు" అని ఆయన అన్నారు. స్టార్ట్-అప్స్ కు ఈ రంగం లో నూతన అవకాశాల ను 5జి ప్రసాదిస్తున్నది. డ్రోన్స్ అనేవి మెడిసిన్ డెలివరీ లోను, టెస్టింగ్ సర్వీసెస్ లోను క్రాంతికారి మార్పుల ను తీసుకు వస్తున్నాయి. "ఇది నవ పారిశ్రామికవేత్తల కు ఒక గొప్ప అవకాశం. మరి అందరికి ఆరోగ్య సంరక్షణ విషయం లో మనం చేస్తున్న ప్రయత్నాల కు ఊతం అందుతుంది కూడాను" అని ఆయన వివరించారు. ఏ సాంకేతిక పరిజ్ఞాన్ని అయినా దిగుమతి చేసుకోవాలి అనే ధోరణి కి స్వస్తి పలకండి అంటూ నవ పారిశ్రామికవేత్తల కు ఆయన ఉద్బోధించారు. ఈ విషయం లో సంస్థ ల పరం గా ప్రతిస్పందన అవసరం అని ప్రధాన మంత్రి అన్నారు. వైద్య చికిత్స పరికరాల రంగం లో కొత్త పథకాల ను గురించి ఆయన తెలియ జేశారు. ఈ సందర్భం లో ఆయన బల్క్ డ్రగ్ పార్కు స్, మెడికల్ డివైజ్ పార్కు స్, పిఎల్ఐ స్కీముల లో ముప్ఫై వేల కోట్ల రూపాయల పైచిలుకు నిధుల ను గురించి వివరించారు. గడచిన కొన్ని సంవత్సరాల లో వైద్య సంబంధి పరికరాల లో 12 నుండి 14 శాతం వృద్ధి ఉంది అని ఆయన తెలిపారు. ఈ బజారు రాబోయే సంవత్సరాల లో 4 లక్షల కోట్ల రూపాయల స్థాయి కి చేరుతుంది అని ఆయన అన్నారు. రాబోయే కాలం లో వైద్య సంబంధి సాంకేతిక విజ్ఞానం తో పాటు, ఖరీదైన ఉత్పత్తుల తయారీ, మరిన్ని పరిశోధన ల కోసం నైపుణ్యం కలిగి ఉండే శ్రమ శక్తి నిర్మాణం పట్ల భారతదేశం ఇప్పటికే కృషి చేస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. ఐఐటి వంటి సంస్థ లు, బయో మెడికల్ ఇంజినీయరింగ్ వంటి కోర్సుల ను నిర్వహించడం జరుగుతోంది అని ఆయన అన్నారు. పరిశ్రమ కు, విద్య రంగాని కి మరియు ప్రభుత్వానికి మధ్య మరింత సమన్వయం ఏర్పడగల మార్గాల ను గుర్తించాలి అని ఈ కార్యక్రమం లో పాలుపం చుకొన్న వారిని ఆయన కోరారు.

భారతదేశం యొక్క ఫార్మ సెక్టర్ పట్ల ప్రపంచాని కి విశ్వాసం పెంపొందుతూ ఉండడాన్ని ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొంటూ, ఈ ధోరణి ని సద్వినియోగ పరచుకోవలసిన అవసరాన్ని, అలాగే ఈ ప్రతిష్ఠ ను కాపాడుకొనే దిశ లో కృషి చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ సెక్టర్ లో పరిశోధన కు మరియు నూతన ఆవిష్కరణల కు దన్నుగా నిలచేలా ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతోంది అని ఆయన వెల్లడించారు. ఇది ఆర్థిక వ్యవస్థ ను బలపరచడం తో పాటుగా ఉపాధి తాలూకు కొత్త అవకాశాల ను కూడా అందిస్తుంది అని ఆయన వివరించారు. "ప్రస్తుతం భారతదేశం లో ఫార్మ సెక్టర్ యొక్క బజారు విలువ నాలుగు లక్ష ల కోట్ల రూపాయలు గా ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రైవేటు రంగాని కి మరియు విద్య రంగాని కి మధ్య సమన్వయం ఏర్పడవలసిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన స్పష్టం చేశారు. ఎందుకు అంటే, ఇటువంటి సమన్వయం ఏర్పడినప్పుడు బజారు విలువ 10 లక్షల కోట్ల రూపాయల కు పైబడి విస్తరించేందుకు ఆస్కారం ఉంది అని ఆయన అన్నారు. పెట్టుబడుల కు అవకాశం ఉన్న ముఖ్య రంగాల ను గుర్తించండి అంటూ ప్రధాన మంత్రి సూచన చేశారు. ఈ రంగం లో పరిశోధన కు దన్ను గా నిలచేందుకు ప్రభుత్వం తీసుకొన్న అనేక చర్యల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావిస్తూ, ఐసిఎమ్ఆర్ ద్వారా అనేక ప్రయోగశాలల ను కొత్త గా తెరవడమైంది అని వెల్లడించారు.

వ్యాధి నిరోధక ఆరోగ్య సంరక్షణ అనే అంశం లో ప్రభుత్వం ప్రయాసల యొక్క ప్రభావాన్ని శ్రీ నరేంద్ర మోదీ వివరించారు. స్వచ్ఛత ధ్యేయం తో చేపట్టిన స్వచ్ఛ్ భారత్ అభియాన్ ను గురించి, పొగ సంబంధి వ్యాధుల ను దృష్టి లో పెట్టుకొని తీసుకు వచ్చిన ఉజ్జ్వల పథకాన్ని గురించి, త్రాగునీటి ద్వారా సోకే వ్యాధుల ను ఎదుర్కోవడం కోసం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిశన్ ను గురించి, రక్తహీనత మరియు పోషకాహార లోపం సమస్యల ను పరిష్కరించడం కోసం ఉద్దేశించిన నేశనల్ పోషణ్ మిశన్ ను గురించి ఆయన తెలియ జేశారు. చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం లో 'శ్రీ అన్నం' వంటి చిరుధాన్యాల పాత్ర ను గురించి కూడా ఆయన చెప్పారు. అదే విధం గా పిఎమ్ మాతృ వందన యోజన, మిశన్ ఇంద్రధనుష్, యోగ, ఫిట్ ఇండియా మూవ్ మెంట్ మరియు ఆయుర్వేద.. ఇవి వ్యాధుల బారి నుండి ప్రజల ను కాపాడుతున్నాయి అని పేర్కొన్నారు. భారతదేశం లో డబ్ల్యుహెచ్ఒ ఆధ్వర్యం లో గ్లోబల్ సెంటర్ ఫార్ ట్రెడిశనల్ మెడిసిన్ ను నెలకొల్పడాన్ని గురించి ప్రధాన మంత్రి చెప్తూ, ఆయుర్వేదం లో నిరూపణ ఆధారిత పరిశోధన లు చోటు చేసుకోవాలన్న తన అభ్యర్ధన ను పునరుద్ఘాటించారు. ఆధునిక వైద్య చికిత్స సంబంధి మౌలిక సదుపాయాలు మొదలుకొని ఈ రంగం లోని మానవ వనరుల వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రయాసల ను గురించి శ్రీ నరేంద్ర మోదీ వివరించారు.

# మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి : సునీతా లక్ష్మారెడ్డి



రంగారెడ్డి, మార్చి 7: మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకుసాగాలని మహిళ కమిషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.

ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకొస్తే అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. మహిళల విజయం వెనకాల కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం షీటీం లను ఏర్పాటు చేసిందని వెల్లడించారు.

మహిళ కమిషన్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం కోసం 181 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

అవసరం లేని విషయాలను సోషల్ మీడియాలో చూసి జీవితాలను నాశనం చేసుకోవడం బాధాకరం ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు సైబర్ క్రైం పెరుగుతుందని ముఖ పరిచయాలు లేని వ్యక్తులకు తమ వ్యక్తిగత వివరాలను పంపించవద్దని సూచించారు. ప్రతి ముగ్గురు మహిళలో ఒక మహిళా వేధింపులకు గురవుతున్నారని తెలిపారు.

మహిళలు విద్య, ఉద్యోగ పరంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి లక్ష్మి కందకట్ల, కళాశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలత, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఆర్ చందన, ఏవో రవికిరణ్‌రెడ్డి, వాణి,డీన్స్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు.. పోలీస్ అధికారుల నృత్యాలు

కరీంనగర్, మార్చి 7:రంగుల పండుగ హోలీ రామగుండం కమిషనరేట్ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. రామగుండం సిపి రేమ రాజేశ్వరి రంగులు చల్లి అధికారులు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది ఒకరికొకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మంచిర్యాల, పెద్దపల్లి డీసీపీలు వైభవ్ గైక్వాడ్, సుధీర్ లతో పాటు కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది నృత్యాలు చేశారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్ - ఆరుగురి అరెస్ట్..

అమరావతి, మార్చి 7:అన్నమయ్య, కడప జిల్లాల్లో సోమవారం రాత్రి 23ఎర్రచందనం దుంగలు, మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని ఆరుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే. చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్‌ఐలు కృపానంద, చిరంజీవులు టీమ్ లు కూంబింగ్ చేపట్టాయి. ఆర్‌ఎస్‌ఐ ఆలీబాషా బృందం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు, బాలపల్లి ఈస్ట్ ఫారెస్టు బీట్ పరిధిలో కూంబింగ్ చేస్తుండగా, కొంత మంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు.

వారిని చుట్టుముట్టి ముగ్గురిని పట్టుకున్నారు. నవీన్ అనే వ్యక్తి పారిపోయాడు. వీరి నుంచి ఒక మోటారు సైకిల్, 11ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని రైల్వే కోడూరు మండలానికి చెందిన మణికంఠ (28), కోలం వెంకటశేషయ్య (32), కూని వెంకటేశ్వర (21)లుగా గుర్తించారు. ఆర్‌ఎస్‌ఐ టి.రాఘవేంద్ర టీమ్ కడప జిల్లా ముత్తుకూరు ఫారెస్ట్ బీట్ పరిధిలో పాతూరు కుంట సమీపంలో కొంతమంది వ్యక్తులు మోటారు సైకిళ్లను పెట్టకుని అనుమానాస్పదంగా కనిపించారు.

వీరిని ప్రశ్నించే సరికి పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని చుట్టుముట్టి పట్టుకోగా, వారి సమీపంలో దాచి ఉంచిన ఎర్రచందనం డంప్ ను కనుగొన్నారు. అక్కడ 12ఎర్రచందనం దుంగలు లభించాయి. వీరిని అట్లూరు మండలానికి చెందిన అన్నపు నరసింహులు(39), డబ్బుగోడ్డు లక్ష్మీ నరసయ్య (47), గొర్ల రాము (45)లుగా గుర్తించారు. వీరి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. 23ఎర్రచందనం దుంగలు 299కిలోలు ఉండగా, వాటి ధర దాదాపు రూ.30లక్షలు ఉండవచ్చునని తెలిపారు. రెండు కేసులను సీఐలు చంద్రశేఖర్, బాలకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

# 8వ జాతీయ ఫోటోగ్రఫీ అవార్డులు ప్రదానం చేసిన కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్




న్యూఢిల్లీ, మార్చి 7:8 వ జాతీయ ఫోటోగ్రఫీ అవార్డులను కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ ఈ రోజు న్యూఢిల్లీలో ప్రదానం చేశారు.

ఒక జీవన సాఫల్య అవార్డు అవార్డుతో సహా మొత్తం 13 అవార్డులను మంత్రి ప్రదానం చేశారు. జీవన సాఫల్య అవార్డు గా 3,00,000 రూపాయలు, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుగా 1,00,000 రూపాయలు, అమెచ్యూర్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ తరగతిలో 75,000 నగదు బహుమతి, 5 ప్రత్యేక ప్రస్తావన అవార్డులు ప్రొఫెషనల్ మరియు అమెచ్యూర్ కేటగిరీలలో వరుసగా రూ. 50,000/- మరియు రూ. 30,000/- నగదు బహుమతి అందించారు.

జీవన సాఫల్య అవార్డును సిప్రా దాస్ స్వీకరించారు. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును శ్రీ శశి కుమార్ రామచంద్రన్ అందుకున్నారు. అమెచ్యూర్ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును శ్రీ అరుణ్ సాహ గెలుచుకున్నారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో ప్రొఫెషనల్, అమెచ్యూర్ విభాగంలో ఒక్కొక్కటి 6 అవార్డులతో సహా మొత్తం పదమూడు అవార్డులు ప్రదానం చేశారు. ప్రొఫెషనల్ తరగతిలో "లైఫ్ అండ్ వాటర్'' ఇతివృత్తంతో తీసిన ఫోటోలకు, అమెచ్యూర్ విభాగంలో "కల్చరల్ హెరిటేజ్ ఆఫ్ ఇండియా" ఇతివృత్తంతో తీసిన ఫోటోలను అవార్డులకు ఎంపిక చేశారు.

అవార్డులు సాధించిన వారిని డాక్టర్ మురుగన్ అభినందించారు. విభిన్న వృత్తిపరమైన నేపథ్యాలు కలిగి ఉన్న వారిని ఫోటోగ్రఫీ పట్ల ఉన్న మక్కువ ఏకం చేసిందని డాక్టర్ మురుగన్ అన్నారు. అసాధారణ ప్రతిభ, అత్యుత్తమ సామర్థ్యాలను గుర్తించి అవార్డులు అందించామని ఆయన తెలిపారు.

ఫోటోగ్రఫీని సార్వత్రిక దృశ్య భాషగా డాక్టర్ మురుగన్ అభివర్ణించారు. ఫోటోగ్రఫీ సమయం,స్థలాన్ని అధిగమించి వర్తమాన కాలం, గతాన్ని చూసేందుకు సంహరిస్తుంది అని అని మంత్రి అన్నారు. 'ఫోటోగ్రాఫ్‌లు అబద్ధం చెప్పవు. ప్రతి చర్య ,భావోద్వేగం సత్యాన్ని ఎల్లప్పుడూ మాట్లాడతాయి' అని పేర్కొన్న డాక్టర్ మురుగన్ స్వాతంత్ర్య ఉద్యమం, స్వాతంత్ర సమరయోధులు చిరస్థాయిగా నిలిచేలా ఛాయాచిత్రాలు చేశాయన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలు నిర్వహిస్తున్న సమయంలో అలనాటి సంఘటనలు, చరిత్రను ఛాయాచిత్రాలు గుర్తు చేస్తున్నాయని ఆయన అన్నారు.

వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే ఫోటోగ్రాఫర్లు చిత్రాల ద్వారా కథలు చెప్పాలి అని తపన పడుతుంటారని డాక్టర్ మురుగన్ వ్యాఖ్యానించారు. వాస్తవాలు, గణాంకాలు వెలికి తీసే ఫోటోగ్రాఫర్‌లు అబద్ధాలు, నకిలీల ముసుగులను తొలగించగల సామర్థ్యం కలిగి ఉంటారన్నారు. దేశ అద్భుతమైన, ప్రత్యేకమైన సాంస్కృతిక వారసత్వం పై అవగాహన పెంపొందించడం తో పాటు సాంస్కృతిక విలువలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఫోటోగ్రాఫర్‌లు కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు.

అంతకుముందు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక బ్రోచర్‌ను ప్రముఖులు విడుదల చేశారు.

సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర మాట్లాడుతూ దేశంలో ఫోటోగ్రాఫర్లు చేస్తున్న అపారమైన కృషిని గుర్తించి ప్రోత్సహించడానికి జాతీయ ఫోటోగ్రఫీ అవార్డులు అందిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన పథకాల విభాగంలో అవార్డులు ప్రదానం చేయాలని శ్రీ చంద్ర సూచించారు.

# రంగు రంగుల హోలీ.... సంబరాల్లో పాల్గొన్న జర్నలిస్టులు

మహబూబాబాద్, మార్చి 7:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాలలో హోలీ సంబరాల్లో చాలా ఉత్సాహంగా,ఆనందోత్సాహాలతో జరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాల్గొని ప్రజా ప్రతినిదులను, అధికారులను కలిసి హోలీ సంబరాలు పాల్గొని ఆనంద ఉత్సవాలు చేసారు. హోలీ భారతీయులు అత్యంత వైభవంగా జరుపుకునే విశిష్ట మైన పండుగ అని అన్నారు. విడివిడిగా కాదు,కలివిడిగా కలిసి ఉందాం అని జీవితాలను రంగుల మయం చేసుకుంటూ ఆ నింగిలోని హరివిల్లు ప్రతీ ఇంట విరియాలి అని ఆకాంక్షించారు. అందరితో కలిసి ఆనందంగా ప్రతీ ఒక్కరూ హోలీ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సదానందం, గౌరవ అధ్యక్షులు భద్రయ్య చారి, బాలాజీ, రామ్మూర్తి, యాకన్న, వేణు,సుధాకర్, వల్లూరి మధు, భాస్కర్, మధు, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో రక్తదాన శిబిరం




నిజామాబాద్, మార్చి 7: ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణ దాతలవ్వండని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అభిలాష్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట వద్ద గల బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, పియూసి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా యువ నాయకులు సొంత రమేష్ (చిన్నరం), జాదు సురేష్, అల్లరి ప్రశాంత్, వినోద్, గల్వే ప్రశాంత్, గల్వే శ్రీకాంత్, డీకంపల్లి ప్రశాంత్, మధుకర్, రజనీకాంత్, గంగోని మధు, బబ్లు గంగారెడ్డి, సాయిలు, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 'వృద్ధి అవకాశాలను కల్పించడం కోసం ఆర్థిక సేవల సామర్థ్యాన్ని పెంపొందింప చేయడం' అనే అంశంపై వెబినార్

న్యూఢిల్లీ, మార్చి 7:'వృద్ధి అవకాశాల ను సృష్టించడం కోసం ఆర్థిక సేవ ల సామర్థ్యాన్ని అధికం చేయడం' అనే అంశం పై ఏర్పాటైన బడ్జెటు అనంతర కాల వెబినార్ ను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. యూనియన్ బడ్జెటు 2023 లో ప్రకటించిన కార్యక్రమాల ను ప్రభావవంతమైనటువంటి రీతి లో అమలు చేయడం కోసం ఆలోచనల ను మరియు సూచనల ను ఆహ్వానిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బడ్జెటు అనంతర కాల వెబినార్ లు పన్నెండిటి లో ఈ వెబినార్ పదో వెబినార్.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ బడ్జెటు అనంతర కాల వెబినార్ ల ద్వారా బడ్జెటు అమలు ప్రక్రియ లో సామూహిక యాజమాన్యం కోసం మరియు సమాన భాగస్వామ్యం కోసం ప్రభుత్వం బాట ను పరుస్తోంది అన్నారు. ఈ వెబినార్ లలో స్టేక్ హోల్డర్స్ వ్యక్తం చేసేటటువంటి అభిప్రాయాల కు మరియు సూచనల కు అత్యంత ప్రాధాన్యాన్ని ఇవ్వడం జరుగుతుంది అని ఆయన అన్నారు.

కరోనా మహమ్మారి కాలం లో భారతదేశం అవలంబించిన కోశ విధానం మరియు ధన సంబంధి విధానంల యొక్క ప్రభావాన్ని, గడచిన తొమ్మిది సంవత్సరాల లో భారతదేశం ఆర్థిక వ్యవస్థ తాలూకు పునాదుల ను బలపరచడం లో ప్రభుత్వం యొక్క ప్రయాసల ను యావత్తు ప్రపంచం గమనించి కొనియాడిందని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశానికేసి ప్రపంచం అనుమానపు దృష్టి ని సారించిన కాలం ఉండింది అని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, భారతదేశం ఆర్థిక వ్యవస్థ ను గురించిన చర్చ లు తరచు గా ప్రశ్న తో మొదలై ప్రశ్నతో ముగిసేవి అన్నారు. ఆర్థిక పరమైన క్రమశిక్షణ లో, పారదర్శకత్వం లో మరియు సమ్మిళిత వైఖరి లో వచ్చిన మార్పుల ను గురించి ఆయన ప్రముఖం గా ప్రస్తావిస్తూ, చర్చ యొక్క ఆరంభం లోను, ముగింపు లోను తలెత్తిన ప్రశ్నార్థకం స్థానం లోకి విశ్వాసం మరియు అపేక్ష లు వచ్చి చేరాయి అని పేర్కొన్నారు. ఇటీవలి కార్యసాధనల ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ''ప్రస్తుతం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో ఒక ప్రకాశవంతమైనటువంటి స్థానం గా వ్యవహరించడం జరుగుతోంది." అన్నారు. భారతదేశం జి-20 కి అధ్యక్షత ను వహిస్తున్న విషయాన్ని కూడా ఆయన ప్రముఖం గా ప్రకటిస్తూ, 2021-22 సంవత్సరం లో దేశం లోకి అత్యధిక స్థాయి లో ఎఫ్ డిఐ తరలివచ్చింది అన్నారు. ఈ రాశి లో ఒక పెద్ద భాగం తయారీ రంగం లోకి ప్రవహించింది అని ప్రధాన మంత్రి చెప్పారు. గ్లోబల్ సప్లయ్ చైన్ లో భారతదేశాన్ని ఒక ముఖ్యమైన భాగం గా మలచేటటువంటి పిఎల్ఐ పథకాన్ని వినియోగించుకోవడం కోసం దరఖాస్తు లు వెల్లువెత్తుతున్నాయి అని ఆయన నొక్కిచెప్పారు. ఈ అవకాశాన్ని పూర్తి స్థాయి లో సద్వినియోగ పరచుకోండి అంటూ ప్రతి ఒక్కరి కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం భారతదేశం నూతన సామర్థ్యాల తో ముందుకు సాగుతూ ఉన్నందువల్ల భారతదేశ ఆర్థిక జగతి లో భాగం గా ఉన్న వారి యొక్క బాధ్యత పెరిగిపోయింది అని ప్రధాన మంత్రి అన్నారు. వారు ప్రపంచం లో ఒక పటిష్టమైనటువంటి ఆర్థిక వ్యవస్థ ను కలిగివున్నారు. అంతేకాదు, ఎనిమిది- పది సంవత్సరాల కిందట పతనం అంచు లో ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థ లాభాల దశ కు చేరుకొంది అని ఆయన శ్రోతల కు వివరించారు. అలాగే ధైర్యం తో, స్పష్టత తో మరియు విశ్వాసం తో విధాన నిర్ణయాల ను తీసుకుంటున్న ప్రభుత్వం సైతం ఉంది అని ఆయన అన్నారు. "భారతదేశం బ్యాంకింగ్ వ్యవస్థ లోని బలం తాలూకు ప్రయోజనాలు ప్రజల లో సాధ్యమైనంత ఎక్కువ మంది కి చేరాలి అనేది ఇప్పటి కాలం యొక్క అవసరం గా ఉంది" అని ఆహ్వానితుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి పేర్కొన్నారు. సూక్ష్మ, లఘు, మధ్య తరహా వాణిజ్య సంస్థ ల (ఎమ్ఎస్ఎమ్ఇ స్) రంగాని కి ప్రభుత్వం అందిస్తున్న సమర్థన ను గురించి ప్రధాన మంత్రి ఒక ఉదాహరణ ను ఇస్తూ, బ్యాంకింగ్ వ్యవస్థ వీలయినన్ని ఎక్కువ రంగాల కు సేవ ను అందించాలని సూచించారు. "కరోనా కాలం లో ఒక కోటి ఇరవై లక్షల ఎమ్ఎస్ఎమ్ఇ స్ ప్రభుత్వం వద్ద నుండి పెద్ద ఎత్తున సాయాన్ని అందుకొన్నాయి. ఈ సంవత్సరం బడ్జెటు లో ఎమ్ఎస్ఎమ్ఇ రంగాని కి అదనం గా 2 లక్షల కోట్ల రూపాయల అనుబంధ పూచీకత్తు అవసరపడనటువంటి, హామీ కలిగిన పరపతి కూడా అందింది. మన బ్యాంకు లు ఎమ్ఎస్ఎమ్ఇ ల చెంతకు పోయి వాటికి తగినంత ఆర్థిక సహాయాన్ని అందించడం ఇప్పుడు ఇక చాలా ముఖ్యం" అని ఆయన అన్నారు.

అన్ని వర్గాల కు ఆర్థిక సేవల అందజేత కు సంబంధించిన ప్రభుత్వ విధానాలు కోట్ల కొద్దీ ప్రజల ను లాంఛనప్రాయ ఆర్థిక వ్యవస్థ లో భాగం గా చేసివేశాయి అని ప్రధాన మంత్రి చెప్పారు. బ్యాంకు పూచీకత్తు అక్కర లేకుండానే 20 లక్షల కోట్ల రూపాయల కు పైచిలుకు 'ముద్ర' రుణాల ను ఇవ్వడం ద్వారా కోట్ల కొద్దీ యువతీ యువకులు వారి కలల ను నెరవేర్చుకోవడం లో వారికి ప్రభుత్వం సాయపడింది. మొట్టమొదటిసారి గా 40 లక్షల కు పైగా వీధి వ్యాపారస్తులు మరియు చిన్న దుకాణదారులు 'పిఎమ్ స్వనిధి యోజన' ద్వారా బ్యాకుల నుండి ఆర్థిక సహాయాన్ని అందుకొన్నారు అని ఆయన వివరించారు. పరపతి సౌకర్యం తాలూకు ఖర్చు ను తగ్గించి, రుణాల ను వేగం గా మంజూరు చేసేందుకు గాను ప్రక్రియలన్నిటి లో మార్పుచేర్పుల ను చేసుకోవాలని, అదే జరిగితే చిన్న నవపారిశ్రామికవేత్తలు త్వరితగతి న పరపతి సౌకర్యాని కి నోచుకొంటారని, ఈ కార్యకలాపాల తో సంబంధం కలిగివున్న వర్గాల కు ఆయన పిలుపు ను ఇచ్చారు. 'వోకల్ ఫార్ లోకల్' అంశాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఇది ఇష్టాని కి సంబంధించిన అంశం కాదు, "వోకల్ ఫార్ లోకల్ మరియు స్వయంసమృద్ధి సంబంధి దృష్టికోణం అనేవి దేశ ప్రజల బాధ్యత లు." అని పేర్కొన్నారు. వోకల్ ఫార్ లోకల్ మరియు ఆత్మనిర్భరత లకు దేశం లో ఎక్కడ లేని ఉత్సాహం వ్యక్తం అవుతోంది అని శ్రీ నరేంద్ర మోదీ చెప్తూ, దేశీయ ఉత్పత్తి అధికం కావడాన్ని గురించి మరియు ఎగుమతుల లో ఇదివరకు ఎన్నడూ లేనంత వృద్ధి ని గురించి ప్రస్తావించారు. "మన ఎగుమతులు- అది వస్తువులు కావచ్చు, లేదా సేవలు కావచ్చు- అపూర్వ స్థాయి కి చేరుకొన్నాయి. ఈ పరిణామం భారతదేశం లో పెచ్చుపెరుగుతున్న అవకాశాల ను గురించి తెలియజేస్తోంది'' అని ప్రధాన మంత్రి అన్నారు. స్థానిక చేతి వృత్తుల శ్రమికుల ను మరియు నవపారిశ్రామికవేత్తల ను ప్రోత్సహించే బాధ్యత ను స్వీకరించవలసింది గా సంస్థల ను మరియు పరిశ్రమ, ఇంకా వాణిజ్యం ల మండలు లను తదితర స్టేక్ హోల్డర్స్ ను ప్రధాన మంత్రి కోరారు.

వోకల్ ఫార్ లోకల్ అనేది భారతదేశం లో కుటీర పరిశ్రమ కు చెందిన ఉత్పాదనల ను కొనుగోలు చేయడం ఒక్కటే కాదు, అది అంతకంటే ప్రముఖమైంది అని ప్రధాన మంత్రి మరోసారి స్పష్టత ను ఇచ్చారు. "భారతదేశం లో నిర్మాణ సామర్థ్యాన్ని పెంపొందింప చేయడం ద్వారా మనం ఏయే రంగాల లో దేశం యొక్క డబ్బు ను మిగల్చ గలుగుతాం అనేది మనం పరిశీలన జరపవలసిన అవసరం ఉన్నది'' అని ఆయన అన్నారు. ఇదే సందర్భం లో ఉన్నత విద్య, ఇంకా వంటల కు ఉపయోగించే నూనె.. ఈ అంశాల లో ఎంతో డబ్బు దేశం బయట కు తరలిపోతోంది అని ఆయన ఉదాహరణ గా చెప్పారు.

బడ్జెటు లో మూలధన వ్యయం తాలూకు కేటాయింపు ను 10 లక్షల కోట్ల రూపాయల కు భారీ గా పెంచిన విషయాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించి, పిఎమ్ గతిశక్తి మాస్టర్ ప్లాను తో ప్రోజెక్టు యొక్క ప్రణాళికరచన, ఇంకా దాని అమలు ప్రక్రియల లో ఇదివరకు ఎన్నడూ ఎరుగనంతటి జోరు కానవస్తోంది అన్నారు. దేశం లో వేరు వేరు ప్రాంతాల లో పురోగతి కోసం కృషి చేస్తున్న ప్రైవేటు రంగాని కి సాధ్యమైనంత ఎక్కువ గా సమర్థన ను అందించవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. "ఈ రోజు న నేను దేశం లోని ప్రైవేటు రంగాని కి ఒక ఆహ్వానాన్ని ఇవ్వదలచుకొన్నాను. అది ఏమిటి అంటే ప్రభుత్వం వలెనే ప్రైవేటు రంగం లోని శక్తులు వాటి పెట్టుబడి ని పెంచాలి; అదే జరిగితే దాని నుండి వీలైనంత ఎక్కువ స్థాయి లాభాన్ని దేశం అందుకొంటుంది." అని ఆయన అన్నారు.

బడ్జెటు అనంతర కాలం లో పన్నుల కు సంబంధించిన ఘటన క్రమాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, మునుపటి కంటే భిన్నం గా పన్నుల భారం భారతదేశం లో చెప్పుకోదగినంత స్థాయి లో తగ్గింది. జిఎస్ టి, ఆదాయపు పన్నులోను మరియు కార్పొరేట్ పన్ను లోను తగ్గింపు లు చోటు చేసుకోవడమే దీనికి కారణం అన్నారు. ఇది మెరుగైన పన్ను వసూళ్ళ కు దారి తీసిందని ఆయన చెప్పారు. 2013-14 లో పన్నుల రూపేణ అందినటువంటి స్థూల ఆదాయం దాదాపు 11 లక్ష ల కోట్ల రూపాయలు. అయితే ఇది 2023-24 కు 33 లక్షల కోట్ల రూపాయల కు పెరిగేందుకు ఆస్కారం ఉంది. అది 200 శాతం వృద్ధి కింద కు లెక్కకు వస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు. 2013-14 నుండి 2020-21 మధ్య కాలం లో దాఖలు అయిన వ్యక్తిగత పన్ను రిటర్నుల సంఖ్య 3.5 కోట్ల నుండి 6.5 కోట్ల కు చేరుకొంది. "పన్నుల ను చెల్లించడం ఎటువంటి కర్తవ్యం అంటే అది దేశ నిర్మాణం తో నేరు సంబంధాన్ని కలిగినటువంటిది. పన్నుల ను చెల్లించే వారి సంఖ్య లో పెరుగుదల ప్రభుత్వం పట్ల ప్రజల కు ఉన్నటువంటి నమ్మకాని కి రుజువు. అంతేకాదు, వారు చెల్లించిన పన్నుల తాలూకు సొమ్ము ను ప్రజల హితం కోసం ఖర్చు చేయడం జరుగుతోందని వారు నమ్ముతున్నారు అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

భారతదేశం లోని ప్రతిభావంతులు, భారతదేశం లోని మౌలిక సదుపాయాలు మరియు భారతదేశం లోని నూతన ఆవిష్కర్తలు దేశ ఆర్థిక వ్యవస్థ ను అగ్రస్థానాని కి తీసుకు పోవడానికి సమర్థులు అని ప్రధాన మంత్రి అన్నారు. "'ఇండస్ట్రీ 4.0' కాలం లో భారతదేశం అభివృద్ధి పరచినటువంటి ప్లాట్ ఫార్మ్ స్ ప్రపంచాని కి నమూనాలు గా అవుతున్నాయి" అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ సందర్భం లో ఆయన జిఇఎమ్ (ఉవఓ) ను, డిజిటల్ ట్రాన్సాక్శన్స్ ను ఉదాహరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి 75 వ సంవత్సరం లో 75,000 కోట్ల లావాదేవీ లు డిజిటల్ మాధ్యం ద్వారా జరగడం యుపిఐ ఎంత విస్తారం గా వ్యాపించిందో సూచిస్తోందని ఆయన అన్నారు. "రూపే మరియు యుపిఐ లు తక్కువ ఖర్చు మరియు అధిక భద్రత తో కూడిన సాంకేతిక మాధ్యమాలు మాత్రమే కాక ప్రపంచం లో మనకు గుర్తింపు ను అవి తీసుకు వచ్చాయి కూడా అని ఆయన అన్నారు. నూతన ఆవిష్కరణ కు అపారమైనటువంటి అవకాశం ఉంది. యుపిఐ అనేది అన్ని వర్గాల ను ఆర్థిక సేవ ల పరిధి లోకి చేర్చేందుకు ఒక సాధనం గా అవ్వాలి; అంతేకాదు యావత్తు ప్రపంచం లో సశక్తీకరణ కు అది ఒక మార్గం అవ్వాలి, దీనికోసం మనం సామూహికం గా పాటుపడవలసివుంది. నేను మన ఆర్థిక సంస్థల కు చేస్తున్న సూచన ఏమిటి అంటే అది మన ఆర్థిక సంస్థ లు వాటి పరిధి ని పెంచుకోవడం కోసం ఫిన్ టెక్ స్ తో గరిష్ఠ భాగస్వామ్యాన్ని కలిగివుండాలి అనేదే అని ప్రధాన మంత్రి తెలిపారు.

ఒక్కొక్కసారి అతి చిన్నదైనటువంటి చర్య సైతం ఉత్సాహాన్ని పెంచడం లో చాలా పెద్ద తేడా ను తీసుకు రాగలదని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, బిల్లు ను తీసుకోకుండానే వస్తువుల ను కొనే ధోరణి ని గురించిన ఉదాహరణ ను ఇచ్చారు. ఈ కార్యం లో ఎటువంటి హాని లేదు అనే భావన ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఒక బిల్లు యొక్క ప్రతి ని తీసుకొంటే అది దేశ ప్రజల కు మేలు చేసేది అవుతుంది అనేటటువంటి జాగరూకత ను ప్రజల లో పెంచవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. "మనం చేయవలసిందల్లా ప్రజల ను మరింత ఎక్కువ జాగరూకులను గా చేయడమే" అని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో భారతదేశం యొక్క ఆర్థిక అభివృద్ధి తాలూకు ఫలాలు ప్రతి ఒక్క తరగతి కి మరియు ప్రతి ఒక్క వ్యక్తి కి అందాలి అని పేర్కొంటూ, ఈ దృష్టికోణం తో పని చేయవలసిందిగా స్టేక్ హోల్డర్స్ అందరికి విజ్ఞప్తి చేశారు. సుశిక్షితులైన వృత్తి నిపుణుల తో కూడిన ఒక పెద్ద సమూహాన్ని తయారు చేయాలి అని కూడా ఆయన నొక్కిచెప్పారు. "ఆ తరహా పురోగామి ఉపాయాల ను మీరంతా విస్తారం గా చర్చించాలి అని నేను కోరుకొంటున్నాను" అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# పారిస్ ఒలింపిక్స్ 2024 తొలి ఉన్నతస్థాయి కమిటీ సమావేశానికి అధ్యక్షత



న్యూఢిల్లీ, మార్చి 7:పారిస్ ఒలింపిక్స్ 2024కు సంబంధించి కేంద్ర సమాచార ఉ ప్రసారశాఖ ఉ యువజన వ్యవహారాలు, క్రీడలు (ఎంవైఏఎస్) మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, ఎంవైఏఎస్ సహాయ మంత్రి శ్రీ నిషిత్ ప్రమాణిక్‌తో కలిసి సోమవారం తొలి ఉన్నత స్థాయి కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎంవైఏఎస్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ), భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) ప్రతినిధులు హాజరైన ఈ సమావేశం వచ్చే ఏడాది జరుగనున్న పారిస్ ఒలింపిక్స్ రోడ్ మ్యాప్ వివరాలను చర్చించి, ఈ ఏడాది హాంగ్‌ఝౌలో జరుగనున్న ఏషియన్ గేమ్స్ తయారీ గురించిన వివరాలను తెలుసుకున్నారు. సమావేశం గురించి మాట్లాడుతూ, ఈ ఏడాది హంగ్‌ఝౌలో భారత్ ఉత్తమంగా రాణించేందుకు ఏషియన్ గేమ్స్‌లో మన క్రీడాకారులు సరిగ్గా ప్రదర్శించేందుకు నిరంతర కృషి జరుగుతోందని మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ చెప్పారు. ఎంఓసి (మిషన్ ఒలింపిక్ సెల్) సభ్యులు వారం వారం సమావేశమవుతున్నారని, క్రమం తప్పకుండా క్రీడాకారులతో బృందాలు టచ్‌లో ఉండి వారి పురోగతిని పరీక్షిస్తున్నారని, ప్రతీదీ క్రమబద్ధంగా ఉందాలేదో చూస్తున్నారని చెప్పారు.

సోమవారం మూల్యాంకన సమావేశం ఈ అంశాలపై జరుగగా, హాజరైన వాటాదారులందరూ ఈ ఆసియా క్రీడలలో భారతదేశం అత్యుత్తమ ప్రదర్శనను కనబరుస్తుందని అంగీకరించారు. అది ప్రభుత్వం కావచ్చు లేదా క్రీడాకారులు అందరూ కూడా ఈ ఆసియా క్రీడలకు సంసిద్ధంగా ఉండేందుకు ప్రతి ప్రయత్నాన్ని చేస్తున్నారని అన్నారు.

ఆసియా క్రీడలు ఈ ఏడాది సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 8వరకు చైనాలోని హంగ్‌ఝౌలో జరుగనుండగా, ఒలింపిక్ క్రీడలు 26 జులై 2024 నుంచి 11 ఆగస్టు 2024 వరకు ఫ్రాన్స్‌లోని పారిస్‌లో వచ్చే ఏడాది జరుగనున్నాయి.

# వట్టెం దేవాలయాన్ని సందర్శించిన నమ్రత శిరోద్కర్

నాగర్ కర్నూల్ , మార్చి 7: పేదల తిరుపతి పేరొందిన వట్టెం దేవాలయానికి ప్రముఖ హీరో సినీ మహేష్ బాబు సతీమణి నమ్రత శిరోద్కర్ సందర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో గల వట్టెం దేవాలయంలో సుత్రభాతాది ఆరాధ్య నాస్తం, ధ్వజారోహణ బలి ప్రధానం, సంతానార్తులకు గరుడ ప్రసాదం పుత్రకామేష్టి తదితర పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ? ప్రశాంతమైన వాతావరణంలో భక్తి భావన ప్రజ్వలించే ఇలాంటి స్థలం మంచి అనుభూతిని ఇచ్చిందని వెల్లడించారు.

